హైదరాబాద్ వార్త

క్రీడలు మానసిక ప్రశాంతతకు దోహదపడుతాయి

- మంత్రి తలసాని

క్రీడాకారులను ఉద్దేశించి ప్రసంగిస్తున్న మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్,చిత్రంలో ఉత్తర మండలం డిసిపి చందనాదీప్తి తదితరులు

కంటోన్మెంట్, ఆగస్టు 18, ప్రభాతవార్త : విధి నిర్వాహనలో నిత్యం వివిధ రకాల పని ఒత్తిడి లకు గురౌతున్న ఉద్యోగులు విరామం సమయంలో క్రీడల్లో పాల్గొనడం మానసిక ప్రశాంతత కలుగడంతో పాటు ఆరోగ్యంగా ఉంటారని రాష్ట్ర పశుసంవర్ధక, సినిమాటోగ్రాఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. 75వ స్వతంత్ర వజ్రోత్సవా లను పురస్కరించుకొని పోలీస్, జిహెచ్ఎంసీ, వైద్య ఆరోగ్య శాఖల ఆధ్వర్యంలో గురువారం సికింద్రాబాద్ జింఖానా గ్రౌండ్‌లో నిర్వహించిన క్రికెట్ పోటీలను మంత్రి తలసాని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పూరైన సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం 15 రోజుల పాటు వజ్రోత్సవ వేడుకలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్తర మండలం డిసిపి చందనాదీప్తి, అడిషనల్ డిసిపి వెంకటేశ్వర్లు, ఏసీపీలు ఎన్.సుధీర్, రమేశ్, పృథ్వీరాజ్, ఉత్తర మండలం పరిధిలోని ఆయా పోలీస్ స్టేషన్ల ఇన్‌స్పెక్టర్లు, ప్రభుత్వ డాక్టర్లు, జిహెచ్ఎంసి ఉద్యోగులు పాల్గొన్నారు.

23న విద్యా సంస్థల బంద్

- ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర కమిటీ పిలుపు

రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న ఎంఆర్‌పిఎస్ నాయకులు

హైదరాబాద్, ఆగస్టు 18, ప్రభాతవార్త : ఈ నెల 23న జాతీయ స్థాయిలో కేజి నుండి పిజీ వరకు విద్యా సంస్థల బంద్‌ను పెద్ద ఎత్తున చేపడతామని ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవిందు నరేష్ మాదిగ వెల్లడించారు. రాజస్థాన్‌లో దళిత బాలుడు ఇంద్ర కుమార్ మేగ్వాల్ హత్యను నిరిసిస్తూ విద్యార్థి సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం ఎంఎస్ఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి కొమ్ము శేఖర్‌మాదిగ అధ్యక్షతన గురువారం ఉస్మానియా యూనివర్సిటీ ఐసిఎస్ఎస్ఆర్ సెమినార్ హాల్‌లో జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ మాట్లాడుతూ 75 ఏండ్ల స్వాతంత్ర్యం దళితుల మీద వివక్షతను అస్పృశ్యతను అంటరానితనాన్ని తొలగించలేక పోయిందన్నారు. ఇంద్ర మేగ్వాల్‌ను హత్య చేసిన వారిని జీవితకాలం జైలులో నిర్బంధించాలని ఈ రౌండ్ టేబుల్ సమావేశం డిమాండ్ చేస్తోందన్నారు. ఇంద్ర మేగ్వాల్ హత్య మీద ప్రధాన మంత్రి మౌనాన్ని నిరసిస్తూ ఈ నెల 19న అన్ని యూనివర్సిటీలలో విద్యార్థి సంఘాలతో రౌండ్ టేబుల్ సమావేశాలను నిర్వహిస్తామని ఈ నెల 20న జాతీయ స్థాయిలో అన్ని యూనివర్సిటీలలో నిరసన ప్రదర్శనలు పెద్ద ఎత్తున చేపడుతామని వెల్లడించారు. కాగా ఈ నెల 21న అన్ని ఎస్‌సి,ఎస్‌టి, బిసి , మైనారిటీ సంక్షేమ హాస్టళ్లలో ఇంద్ర మేగ్వాల్‌కు నివాళులు అర్పిస్తామన్నారు. ఈ నెల 22న అన్ని జిల్లా కేంద్రాల్లో వందలాది మంది విద్యార్థులతో నల్ల జెండాలతో నిరసన ర్యాలీలు చేపడుతామని వెల్లడించారు. ఈ కార్యక్రమాలన్నింటిలో అన్ని వర్గాల విద్యార్థులు మేధావులు ప్రజాస్వామిక వాదులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ జాతీయ అధ్యక్షుడు చిప్పలపల్లి సోమశేఖర్ మాదిగ, పిడిఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి నాగరాజు, గిరిజన శక్తి రాష్ట్ర కార్యదర్శి శరత్ నాయక్, బహుజన సంఘం నేత అనిల్, పిడిఎస్‌యు ఓయూ అధ్యక్షుడు సుమంత్, ఎంఆర్‌పిఎస్ హైదరాబాద్ జిల్లా కన్వీనర్ బుషిపల్ గణేశ్ మాదిగ, ఎంఎస్ఎఫ్ జాతీయ నేత చిరంజీవి మాదిగ, శివ కుమార్, కరుణాకర్, రఘువరన్, మహేశ్, పంగ ప్రణయ్ మాదిగ ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

గణేష్ ఉత్సవాలకు భాగ్యనగరం రెడీ

ఈ సారి మట్టి విగ్రహాలకు అధిక ప్రాధాన్యత
అటు భద్రత పట్ల పోలీసుల నజర్
కమాండ్ కంట్రోల్ నుంచి డేగకళ్లతో నిఘా

హైదరాబాద్, ఆగస్టు 18, ప్రభాతవార్త : గణేష్ ఉత్సవాలకు భాగ్యనగరం సిద్ధం అవుతోంది. ఈ నెల 31న వినాయక చవితి ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. వచ్చే నెల 9న ఈ వినాయకులను నిమజ్జనం చేయనున్నారు. ఈ నేపథ్యంలో వినాయయ మండపాలు, విగ్రహాల ఏర్పాట్లపై నిర్వాహకుల దృష్టి సారిస్తుండడంతో ఇటు నగర పోలీసు శాఖ అప్రమత్తం అవుతోంది. ముఖ్యంగా ఈ నేపథ్యంలో ప్రజల భద్రత పట్లా పోలీసు శాఖ సన్నద్ధమవుతోంది. బందోబస్తుతో పాటు భద్రత కూడా పోలీసు శాఖకు అత్యంత కీలకమైన పరిణామం కానుండడంతో అప్రమత్తం అవుతోంది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు అలాగే ఇటీవల సికింద్రాబాద్‌లో ఓ రైలును కొందరు ఆందోళన కారులు నిప్పుపెట్టడం వంటి పరిణామాలు ఉండడంతో ఇప్పటి నుండి పోలీసులు బీ రెడీ అన్నట్లు అప్రమత్తంగా ఉంటున్నారు. ప్రతి ఒక్కరినీ నిశితంగా పరిశీలిస్తూ అనుమానాస్పదంగా కనిపిస్తే తప్పని సరిగా వారిని అరెస్టు కూడా చేస్తున్నారు. గణేష్ ఉత్సవాల కోసం హైదరాబాద్ నగర సిపి సివి ఆనంద్ ఇప్పటినుండే దృష్టి సారిస్తున్నారు. ఇటీవల బంజారా హిల్స్ రోడ్ నెం 10లో ప్రారంభోత్సవం చేసిన పోలీస్ కమాండ్ కంట్రోల్ సిస్టంను పూర్తి స్థాయిలో గణేష్ ఉత్సవాలకు వినియోగించనున్నారు. ఒక్క హైదరాబాద్‌లోనే వేల సంఖ్యలో సిసి కెమెరాలు వినియోగిస్తుండడంతో అంతా ఇందులో నిక్షిప్తంకానుంది. కాగా నగర పోలీసు విభాగంలోని ఇన్స్‌పెక్టర్లు, ఎసిపిలు, డిసిపిల్లో చాలా మంది కొత్తవారు ఉన్నారు. వీరికి గణేశ్ బందోబస్తు ఉత్సవాలు, నిమజ్జనం లాంటి వాటి నిర్వహణ తొలి సారి కావడంతో వారిని సివి ఆనంద్ ఇప్పటినుండే రెడీ చేసేస్తున్నారు. గతంలో కోవిడ్ లాంటి పరిణామాలతో జనం అంతగా హాజరు కాలేదని, ఇప్పుడు అలాంటివి లేక పోవడంతో జనం పెద్ద ఎత్తున హాజరు కావచ్చని ఈ క్రమంలో వారి భద్రతకు పెద్ద పీట వేయాల్సి ఉంటుందని సివి ఆనంద్ పోలీసు సిబ్బందికి దిశానిర్దేశనం చేస్తున్నారు. గణేష్ మండపాలు ఎక్కడ ఎన్ని ఉంటున్న విషయం ప్రతి ఒక్కరికీ తెలియాల్సి ఉంటుందంటున్నారు. ఇందుకోసం మండపాలకు ముందుగా అనుమతి తీసుకునేలా నిర్వాహకులను సిద్ధం చేయాలని నగర కొత్వాల్ సూచిస్తున్నారు. పోలీసుల నుంచి ఖచ్చితంగా అనుమతి తీసుకోవాలని సూచిస్తున్నారు. కాగా వినాయక మండపాల వద్దకు వచ్చి చూసే సందర్శకులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకునేలా మండపాల నిర్వాహకులను, అలాగే సిబ్బందిని సమాయత్తపరుస్తారు. మొబైల్ ఎస్ఎంఎస్‌లు, వాట్సప్ సందేశాలు తదితరాల సామాజక మాధ్యమాలపై నిఘా ఉంచి అభ్యంతరకర పోస్టులు లేకుండా చూడాలని కొత్వాల్ అధికారులకు దిశా నిర్దేశనం చేస్తున్నారు. **అన్ని ట్యాంక్ బండ్‌కే వద్దు :** ఎక్కడి వినాయక విగ్రహాలను అక్కడే స్థానికంగా నిమజ్జనం చేయించేలా పోలీసులను సిపి సిద్ధం చేస్తున్నారు. గ్రేటర్ హైదరాబాద్ వ్యాప్తంగా సుమారుగా 75 నుంచి వందవరకు కొలనులను అధికారులు సిద్ధం చేస్తుండడంతో ట్యాంక్ బండ్‌కు కాస్త రద్దీ తగ్గవచ్చన్న అంచనాలో నగర పోలీసులు ఉన్నారు. వినాయక విగ్రహాల నిమజ్జనం కోసమే జిహెచ్ఎంసి ఇప్పటి వరకు 25 కొలనులను ఏర్పాటు చేసింది. వీటిని బేబీ ఫాండ్స్‌గా చెబుతారు. ఇలాంటి బేబీ పాండ్స్‌కు ఒక్కొదానికి కనీసం రూ. 8 నుండి 10 లక్షల వరకు వెచ్చించనున్నారు. ఇలాంటి ఈ కృత్రిమ తటాకాల ఏర్పాటు కోసం ఉన్నస్థలాలపై పోలీసు శాఖ కూడా తెలియజేసేలా చూడాలని చెబుతున్నారు. ముఖ్యంగా చెరువులలో నీరు కలుషితం కాకుండా ఉండేందుకు వీలైనంత వరకు రంగులు లేని వినాయక విగ్రహాలకు అధిక ప్రాధాన్యత ఇచ్చేలా నిర్వాహకులు చూడాలని చెబుతోంది. అటు జిహెచ్ఎంసి కూడా మట్టి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేస్తోంది.

ఇంటింటా జ్వరం...

నగరానికి పీడిస్తున్న 'వైరల్ ఫీవర్స్'
దగ్గు..జలుబు, జ్వరంతో ఆసుపత్రులబాట
ఇంట్లో ఒక్కరికి వస్తే..అందరినీ పీడిస్తున్న వైనం
ప్రభుత్వ ప్రైవేట్ ఆసుపత్రులకు పెరిగిన ఓపి
వాతావరణంలో మార్పులే కారణమంటున్న వైద్యులు

హైదరాబాద్, ఆగస్టు 18, ప్రభాతవార్త : కొద్దిరోజులుగా వాతావరణం మారిపోయింది. రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నాయి. ఇలా సీజన్ మారినప్పుడల్లా సాధారణంగా రకరకాల ఇన్‌ఫెక్షన్లు దాడిచేస్తుంటాయి. దీంతో ఏఇంట్లో చూసిన సీజనల్ వ్యాధులతో ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల వాతావరణంలో చోటు చేసుకుంటున్న మార్పుల కారణంగా పెద్దలతోపాటు చిన్నారులను వైరల్ ఫీవర్స్ వెంటాడుతున్నాయి. వర్షాలు కురవడం వాతావరణంలో మార్పుల వల్ల జలుబు, దగ్గు, జర్వంతో పాటు తలనొప్పి, వంటి లక్షణాలతో బాదపడుతున్నారు. దీంతో ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుత్రుల్లో బాధితుల సంఖ్య పెరిగిపోతుంది. నగరంలోని ప్రధాన ఆసుపత్రులైన గాంధీ, ఉస్మానియా, ఫీవర్ ఆసుపత్రితోపాటు చిన్నపిల్లల ఆసుపత్రిగా పేరుగాంచిన నీలోఫర్‌లోనూ కేసుల సంఖ్య పెరిగిపోతుంది. ఇంట్లోని కుటుంబ సభ్యుల్లో ఒక్కరికి ఫీవర్ వస్తే ఇంటిల్లిపాది జ్వరం బారిన పడుతున్నారు. అయితే ఆస్పత్రులకు వస్తున్న బాధితుల్లో జలుబు, తలనొప్పి, జర్వంతోపాటు ఒళ్లు నొప్పులు కూడా ఉంటున్నాయి. దీంతో ఈలక్షణాలు చూసి డెంగీ, చికెన్‌గున్యా, మలేరియాగా అనుమానించి వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేస్తున్నారు. తీరా రిపోర్టుల్లో నెగెటివ్ రావడం ..వైరల్ ఫీవర్ అని తెలుతుండటం ఆయోమయానికి గురిచేస్తుంది. డెంగీ, చికెన్‌గున్యాలో కనిపించే లక్షణాలే సాధారణ వైరల్ ఫీవర్ కనిపించడంతో బాధితులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

జాగ్రత్తలు తప్పనిసరి : దోమలు వృద్ధి చెందకుండా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలి. వీటి కాటు బారిన పడకుండా చూసుకోవడం అన్నింటి కంటే చాలా కీలకం. బయటకు వేళ్లేటపుడు కాళ్లు, చేతులు కప్పి ఉంచేలా దుస్తులు వేసుకోవాలి. ఇంటి కిటికీలు, తలుపులకు దోమలు రాకుండా జాలీలను అమర్చుకోవాలి. చీకటి పడే సమయంలో కిటీకీలు, తలుపులు తెరిచిఉండకుండా చూడాలి. ఇంట్లో ఉండే కూలర్లు, పూలకుండీల్లో తరచూ నీళ్లు మార్చాలి. వారానికి ఒకసారి పూర్తిగా ఎండిపోయే విధంగా చూడాలి. ఇంటి పరిసర ప్రాంతాల్లో మురికిగుంటలు, కొబ్బరి చిప్పలు, తాగి పడేసిన ప్లాస్టిక్ గ్లాసులు లేకుండా చూడాలి. ఇందులో నీరు నిల్వ ఉంటే డెంగీ దోమలు పెరగడానికి కారణమవుతాయి. వ్యక్తిగత పారిశుభ్రతతో పాటు, పరిసరాల పరిశుభ్రత అన్నిటి కన్నా ముఖ్యం. బయట నుంచి ఇంట్లోకి వచ్చేటపుడు కాళ్లు, చేతులు సబ్బుతో కడుక్కోవడం మేలు. ప్రతి రోజూ వేడి ఆహారం తీసుకోవాలి. పిల్లలు, వృద్ధులు, గర్భిణీలు విషయంలో జాగ్రత్తగా ఉండాలి. చిన్నపాటి జ్వరం, తలనొప్పి, గొంతునొప్పి తదితర లక్షణాలు ఏర్పడిన వెంటనే వైద్యుని తప్పనిసరిగా సంప్రదించాలి.

ఆరెకటికల సమగ్రాభివృద్ధి కోసం రూ.500కోట్లతో ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

- ఆరెకటిక అభివృద్ధి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జి.అశోక్‌కుమార్

చిక్కడపల్లి, ఆగస్టు 18, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రంలో ఆరెకటికల సమగ్రాభివృద్ధి కోసం రూ.500కోట్లతో ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ఆరెకటిక అభివృద్ధి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జి.అశోక్‌కుమార్ డిమాండ్ చేశారు. గురువారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో జరిగిన సంఘం సమావేశంలో అశోక్‌కుమార్ మాట్లాడుతూ ఆరెకటిక ఆత్మగౌరవ భవనాన్ని ప్రభుత్వమే నిర్మించి ఇవ్వాలని, ఆరె కటికలకు బీసీ(డి) నుంచి బిసి(ఎ) హోదా కల్పిస్తూ ప్రభుత్వం వెంటనే జీవోను తీసుకురావాలని, వృత్తిభద్రత కల్పిస్తూ జీవోను కూడా తీసుకురావాలని కోరారు. నాటుసారా నిర్వాసితులకు ఆరెకటికలకు ప్రతి కుటుంబానికి రూ.2లక్షలు ఇవ్వాలని, ఆరెకటికలకు 30శాతం వైన్స్ కేటాయింపు అంశంపై ఎక్సైజ్ పాలసీలో రిజర్వేషన్ ఖచ్చితంగా కల్పించాలని, మేకలమండీల కార్మికులను అన్ని విధాలుగా ఆదుకోవాలని, వీడీసీ విధానాన్ని రద్దు చేయడంతో పాటు మేకలమండీల కార్మికులను అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు. గిరిజనులు, దళితులకు రిజర్వేషన్ ఇచ్చినప్పుడు అనేక తరాల నుంచి సారాయి వ్యాపారం, మటన్ వ్యాపారం చేసినా ఆర్థికంగా, సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా వెనుకబడ్డ కులం తమది అని, రాష్ట్రంలో ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎంపీలుగా ఉన్నరు వారివారి కులాలవారీగా అభివృద్ధి చేసుకునే పాలసీలు తేవడం, దానికి మూలకారణమైన మా కులాన్ని పట్టించుకోక పోవడం అన్యాయమన్నారు. ఈ సమావేశంలో సంఘం గౌరవ అధ్యక్షుడు బి.కాజారాంజీ, ప్రధాన కార్యదర్శి కె.నందీశ్వర్ జీ, ఉపాధ్యక్షుడు ఎం.నాగశాస్రి, కోశాధికారి కె.శ్రీనివాస్, కె.యాదిలాల్, కె.జాంగీర్, కెడి.దినేష్, సంయుక్త కార్యదర్శి జి.బాలకిషన్, ఎస్‌కెపి.మహేందర్‌జీ తదితరులు పాల్గొన్నారు.

ప్రసంగిస్తున్న ఆరెకటిక అభివృద్ధి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జి.అశోక్‌కుమార్

అన్ని రకాల మొక్కలకు ఒకే వేదిక

నెక్లెస్‌రోడ్‌లో గ్రాండ్ నర్సరీ మేళా షురూ
140 స్టాల్స్‌లో మొక్కలు, విత్తనాల ప్రదర్శన

హైదరాబాద్, ఆగస్టు 18, ప్రభాతవార్త : దేశ,విదేశాలకు చెందిన అన్ని మొక్కలతో ప్రతిఏడు నెక్లెస్‌రోడ్‌లో ఏర్పాటు చేసే గ్రాండ్ నర్సరీ మేళా షురూ అయ్యింది. ఈమేరకు గురువారం నెక్లెస్‌రోడ్ పీపుల్స్‌ప్లాజాలో ఏర్పాటు చేసిన ప్రదర్శనను మంత్రి ప్రారంభించారు. ఈసందర్భంగా మేళా ఇంచార్జ్ ఖాళీద్ అహ్మద్ మాట్లాడుతూ ఈనెల 22 వరకు ఉదయం 9గంటల నుంచి రాత్రి 10గంటల వరకు గ్రాండ్ నర్సరీమేళా జరుగుతుందని తెలిపారు. వివిధ రాష్ట్రాల నుంచి 140కిపైగా స్టాల్స్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. స్టాల్స్‌లో 100కుపైగా అరుదైన మొక్కలు, విత్తనాలు, ఎరువులు, పరికరాలు ప్రదర్శన, విక్రయాలు జరుగుతాయన్నారు. పూలు, పండ్లు గార్డెనింగ్ లాంటి మొక్కలు అందుబాటులో ఉన్నాయని, నగర వాసులకు ఇదో మంచి అవకాశమన్నారు. హోంగార్డెన్, టెర్రస్ గార్డెన్, వర్టికల్ గార్డెన్, కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేసుకోవాలనుకునే వారికి ఇదో మంచి వేదిక అన్నారు. నర్సరీలతో మేలు జాతి మొక్కలు, అంటుకట్టిన మొక్కలు అందుబాటులోకి వచ్చాయని పేర్కొన్నారు.

గౌడ హాస్టల్‌లో సర్దార్ సర్వాయి పాపన్నకు ఘన నివాళి

హైదరాబాద్, ఆగస్టు 18, ప్రభాతవార్త : బహుజన విప్లవవీరుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్‌కి హైదరాబాద్‌లోని గౌడ హాస్టల్‌లో అధ్యక్షులు పల్లె లక్ష్మణ్‌రావుగౌడ్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా పల్లె లక్ష్మణ్‌రావు గౌడ్ మాట్లాడుతూ సామాన్యగౌడబిడ్డ 33 రాజ్యాలను వశపర్చుకోవడం సామాన్య విషయం కాదన్నారు. పాపన్న జయంతిని తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం చాలా ఆనందంగా ఉందన్నారు. సిఎం కెసిఆర్, మంత్రులు కెటిఆర్, శ్రీనివాస్‌గౌడ్, కమలాకర్, శ్రీనివాస్‌యాదవ్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా గౌడ హాస్టల్ నుంచి రవీంద్రభారతి వరకు విద్యార్థులతో భారీ ర్యాలీగా తరలివెళ్ళారు. ఈకార్యక్రమంలో గౌడహాస్టల్ కోశాధికారి సోమా శైలజాగౌడ్, సంయుక్త కార్యదర్శులు స్వప్నగౌడ్, జ్ఞానేశ్వర్‌గౌడ్, టివిరాజుగౌడ్, ఎంసి మెంబెర్స్ ప్రతాప్‌లింగంగౌడ్, తెలంగాణ గౌడసంఘం ప్రధాన కార్యదర్శి జి.ప్రశాంత్‌గౌడ్, ఉపాధ్యక్షులు రాజయ్యగౌడ్, హాస్టల్ విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్కలేటర్‌పై పడి 13మంది విద్యార్థులు,టీచర్‌కు గాయాలు

బంజారాహిల్స్ ఆర్కేసినీమాక్స్‌లో ఘటన

హైదరాబాద్, ఆగస్టు 18, ప్రభాతవార్త : గాంధీ సినిమా చూసేందుకు వెళ్ళిన విద్యార్థులు గాయాలపాలయ్యారు. ఈఘటన గురువారం బంజారాహిల్స్‌లోని ఆర్కేసినీమాక్స్‌లో చోటుచేసుకుంది. జూబ్లీహిల్స్ భారతీయ విద్యాభవన్ పాఠశాలకు చెందిన విద్యార్థులు గాంధీ సినిమా వీక్షించేందుకు వెళ్ళారు. ఎస్కలేటర్‌పై వెళ్తుండగా వేగంగా కదలడంతో 13మంది విద్యార్థులు టీచర్ కిందపడ్డారు. ఎస్కలేటర్ నిలిపివేసిన నిర్వాహకులు ..వారిని వెంటనే ఆసుపత్రికి తరలించారు. ఆఘటనలో ఒక విద్యార్థిచేయి,మరో విద్యార్థికి తలకు స్వల్ప గాయమైనట్లు గుర్తించి చికిత్స అందించారు. నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకోకపవోడంతోనే ఈఘటన జరిగింది. అయితే ప్రమాదంపై చిన్నారుల తల్లిదండ్రులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్ తెలిపారు. సిఎస్ సోమేష్‌కుమార్ ఆదేశాల మేరకు చిన్నారులకు జూబ్లీహిల్స్ అపోలో ఆసుపత్రిలో దగ్గరుండి చికిత్స చేయించినట్లు పేర్కొన్నారు. గాయపడిన విద్యార్థులను మంత్రులు తలసాని, సబితాఇంద్రారెడ్డిలు పరామర్శించారు.

రాష్ట్రంలో ప్రాథమిక వైద్యాన్ని బలోపేతం చేస్తాం

- మంత్రి హరీష్‌రావు ప్రకటన

సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర మంత్రి టి.హరీష్‌రావు

సైఫాబాద్, ఆగస్టు 18, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రంలో ప్రాథమిక వైద్యాన్ని బలోపేతం చేసి రోగులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు స్పష్టం చేశారు. ఇప్పటికే హైదరాబాద్ నగరంలో గత రెండేళ్ళలో 350 బస్తీ దవాఖానాలను ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. గురువారం నారాయణ గూడలో జరిగిన శ్వాస ఆసుపత్రి సిల్వర్ జూబ్లీఉత్సవాల్లో మంత్రి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. బస్తీ దవాఖానాలలో రోగులకు 57 రకాల వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని, వ్యాధి ఎమిటో తెలుసుకుని మందులు ఇస్తున్నారని, గ్రామాల్లో పల్లె దవాఖానాలను ఏర్పాటు చేసి వైద్య సేవలు అందిస్తామని చెప్పారు. అన్ని జిల్లాల్లో క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్టులు నిర్వహించి వంద శాతం వైద్య సేవలు అందిస్తామన్నారు. గతంలో గాంధీ, ఉస్మానియా, ఫీవర్ ఆసుపత్రులలో ప్రతి రోజు వేలాది మంది ఔట్ పెషంట్స్ వచ్చేవారని, ఇప్పుడు వందల్లో వస్తున్నారని, ఎక్కువగా బస్తీ దవాఖానాలకు వెళుతున్నారని మంత్రి తెలిపారు. జంట నగరాలలో బిపి, ఘగర్ రోగుల సంఖ్య పెరుగుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాథమిక వైద్యాన్ని బలోపేతం చేస్తే రోగులకు మంచి వైద్యాన్ని అందిస్తే త్వరితగతిన నయం అవుతుందని ఆయన సూచించారు. అస్తమాను తొలిదశలో గుర్తించకపోవడ వల్ల దీర్ఘకాలిక రోగాలకు కారణం మవుతున్నాయని విచారం వ్యక్తం చేశారు. ఈవిషయంలో శ్వాస ఆసుపత్రి బాగా పనిచేస్తున్నదని మంత్రి అభినందించారు. అందరికి స్వచ్ఛమైన గాలిని అందించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా పార్కులు అభివృద్ధి చేస్తామని ఇందులో అర్బన్ పార్కులతోపాటు అక్సిజన్ పార్కులు కూడా ఉంటాయన్నారు. ఈ ఉత్సవాల్లో శ్వాస ఆసుపత్రి ఎండి డాక్టర్ విష్ణురావు, ప్రొఫెసర్ ఆర్.విజయ్‌కుమార్, విమ్స్‌మంట ల్యాబ్స్ ఎండి హరితవాసిరెడ్డి, విష్ణురెడ్డి, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

నూతన విద్యావిధానంతో రాష్ట్రాలకు స్వేచ్ఛలేదు

- ప్రొ.హరగోపాల్

- టిజాక్ ఆధ్వర్యంలో ఓ.యూలో సెమినార్

సమావేశంలో మాట్లాడుతున్న హరగోపాల్

తార్నాక, ఆగస్టు 18, ప్రభాతవార్త : కేంద్రం తీసుకు వచ్చిన నూతన విద్యా విధానంతో రాష్ట్రాలకు స్వేచ్ఛలేదని దీని ఫలితంగా విద్యారంగంపై తీవ్రమై ప్రభావం పడుతుందని ప్రొ.హరగోపాల్ ఆరోపించారు. తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ టీజాక్ ఆధ్వర్యంలో ఓ.యూ ఐసీఎస్ఎస్ఆర్‌సి హాల్లో సంక్షోభంలో తెలంగాణ రాష్ట్ర విశ్వవిద్యాలయాలు అనే అంశంపై సదస్సు నిర్వహించారు. టీజాక్ చైర్మన్ ప్రొ. ఇటికాల పురుషోత్తం అధ్యక్షతన జరిగిన ఈ సదస్సుకు కాకతీయ యూనివర్సిటీ మాజీ వైస్ చాన్స్‌లర్ ప్రొ. ఎన్. లింగమూర్తి, ప్రొ. కె. వెంకట్ నారాయణ, ప్రొ. కాశీం తధితరులు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రొ. హరగోపాల్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన విద్యావిధానంతో సామాజిక న్యాయం కనిపించడంలేదన్నారు. అనేక ఇబ్బందుల్లో యూనివర్సిటీలు ఉన్నాయని ఆరోపించారు. రాష్ట్రాలను సంప్రదించకుండా పూర్తి విద్యావిధానాన్ని కేంద్రం డిల్లీ నుంచి అన్ని సెలబస్, కరికులమ్, అడ్మిషన్లు తామే అంటూ నడుపుతుండటంతో అనేక సమస్యలు తలెత్తుతున్నాయన్నారు. ప్రొ. ఇటికాల పురుషోత్తం మాట్లాడుతూ టీఆర్ఎస్ అధికారంలోకి వచ్చి 8 సంవత్సరాలు గడుస్తున్నా యూనివర్సిటీలకు నిధులు ఇవ్వకుండా నియామకాలు చేపట్టకుండా విధ్యావిధానాన్ని పూర్తిగా నిర్వీర్యం చేస్తుందని ఆరోపించారు. ప్రైవేట్ వర్సిటీలకు పెద్దపీఠ వేస్తూ విద్యను పేద, మధ్యతరగతి ప్రజలకు దూరం చేసే కుట్ర జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టీజాక్ నాయకులు శ్రీరాం శివకుమార్, ఉపేందర్, టీజేఏసీ కోఆర్డినేటర్ వేణుతో పాటు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి

వివేకానందనగర్‌కాలనీ, జూలై 18, ప్రభాతవార్త : తెలంగాణ పౌర సమాజంలో పోరాట స్ఫూర్తిని నింపి వ్యూహాత్మక గేరిల్లా దాడులతో అనితర సాధ్యమైన పోరాట వ్యూహాల ద్వారా వీరోచిత పోరాటం చేసిన మహావీరుడు సర్దార్ పాపన్న గౌడ్ అని రాష్ట్ర సాంకేతిక సేవల చైర్మన్ పార్టీ మీది జగన్మోహన్ రావు పేర్కొన్నారు. గురువారం కూకట్‌పల్లిలో గల సర్వాయి పాపన్న విగ్రహం వద్ద పూలమాలలు వేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు.


పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న జగన్మోహన్‌రావు

సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి వేడుకల్లో గజ్జల యోగానంద్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం ఇంచార్జ్ కంటెస్టెండ్ ఎమ్మెల్యే గజ్జల యోగానంద్ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా యోగానంద్ మాట్లాడుతూ సాధారణ గీత కార్మిక కుటుంబంలో జన్మించి తెలంగాణా పౌరుషాన్ని తెలిపిన వీరుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిజెపి నాయకులు మణిభూషన్, నర్సింగ్‌రావు, నవీన్‌గౌడ్, చేతులపల్లి శ్రీనివాస్‌గౌడ్, గౌడ సంఘాల అధ్యక్షులు నరసింహాగౌడ్, యాదయ్యగౌడ్, గిరిగౌడ్, సత్యనారాయణగౌడ్ తదితరులు పాల్గొన్నారు.


సర్వాయి పాపన్నకు నివాళులు అర్పిస్తున్న యోగానంద్

అన్నదానం చేస్తున్న ఎర్రోళ్ల శ్రీనివాస్ తదితరులు

కంటోన్మెంట్ : అన్నిదానాల్లో కన్న అన్నదానం గొప్పదని తెలంగాణ రాష్ట్ర మెడికల్ విభాగం చైర్మన్ డాక్టర్ ఎర్రోళ్ల శ్రీనివాస్ తెలిపారు. సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని పురస్కరించుకొని బోయిన్‌పల్లిలో గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదానం ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు షర్వీన్, టింకూ గౌడ్, కళ్యాణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న మర్రి రాజశేఖర్‌రెడ్డి, జక్కుల మహేశ్వర్‌రెడ్డి

సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలి : మర్రి రాజశేఖర్‌రెడ్డి

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సేవలు మరువలేనివని మల్కాజిగిరి పార్లమెంట్ టిఆర్ఎస్ ఇన్‌ఛార్జిమర్రి రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. బోయిన్‌పల్లి జయ నగర్‌లోని సర్దార్ పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపనప్రతాప్, జక్కుల మహేశ్వర్‌రెడ్డి, మాజీ బోర్డు సభ్యులు పాండు యాదవ్, ప్రభాకర్, పాల్గొన్నారు.

నివాళులు అర్పిస్తున్న దృశ్యం

చిక్కడపల్లి : సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి వేడుకలు తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కె.నాగరాజుగౌడ్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌గౌడ్ హాజరై ప్రసంగించారు. బహుజనుల అభివృద్ధి కోసం విశేషంగా కృషి చేశారని అన్నారు. టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.అంజన్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ సుల్తానుల పాలనను ఎదిరించి గోల్కొండ కోటపై బహుజన జెండాను ఎగురవేసిన ధీరుడు సర్దార్ సర్వాయి పాపన్న అని అన్నారు. తెలంగాణ గౌడ సంఘం అధ్యక్షుడు కేశం నాగరాజుగౌడ్ మాట్లాడుతూ హనినా పాలకుల వెన్నులో వణుకు పుట్టించిన తొలి తెలుగుతేజం సర్వాయి పాపన్న అని అన్నారు. గౌడ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ శంభుని శ్రీకాంత్‌గౌడ్, క్రమశిక్షణ సంఘం చైర్మన్ జె.చిన్నారెడ్డి, కుమార్‌రావు, ఎస్సీ సెల్ చైర్మన్ నారగాని ప్రీతం, కోట్ల శ్రీనివాస్, అచ్యుత రమేశ్, భాస్కర్‌గౌడ్, సుధీర్‌గౌడ్, బాలయ్య, మురళీ, సత్యనారాయణగౌడ్, మహేందర్, సత్యనారాయణ, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

నివాళ్లు అర్పిస్తున్న గీత పారిశ్రామిక సహకార సంఘం పూలేకోన ప్రతినిధులు


నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే మాగంటిగోపినాథ్

బేగంబజార్ : తెలంగాణ బహుజన విప్లవ వీరుడు, గోల్కొండను ఏలిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆదర్శప్రాయుడని కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం పూలే కోన అధ్యక్షులు కొత్త నవీన్‌కుమార్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి నిర్మల నీలకంఠంగౌడ్, ఉపాధ్యక్షులు బుర్ర బాస్కర్‌గౌడ్‌లు అన్నారు. ఈ మేరకు పురానాపూల్‌లోని సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి వేడుకలు పురస్కరించుకుని ఆయన విగ్రహానికి సంఘం ద్వారా పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘం కోశాధికారి గోదా వెంకటేష్‌గౌడ్, మనుజెందర్‌గౌడ్, యజ్ఞేశ్వర్‌గౌడ్, బి.శ్రీనివాస్‌గౌడ్, సందీప్‌గౌడ్, ఎం.లింగంగౌడ్, వాసుగౌడ్, అశోక్‌గౌడ్, ఎం.శివాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

యూసుఫ్‌గూడ : తెలంగాణ జాతీ గర్వపడే విధంగా బడుగు బలహీన వర్గాల కోసం పోరాటం చేసిన సర్దార్ సర్వాయ్ పాపాన్న గౌడ్ అనీ ఎమ్మెల్యే మాగంటిగోపినాథ్ అన్నారు. గురువారం బోరబండ సైట్ 2లో బోరబండ గౌడ్ సంఘం అధ్యక్షులు జి.లక్ష్మణ్ గౌడ్, పోచయ్య గౌడ్ ఆధ్వర్యంలో పాపన్న గౌడ్ 372వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని ఎమ్మెల్యే పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తాడిచెట్టుపై పన్ను విధించిన నియంతపాలనపై పాపాన్న నిరోచితంగా పోరాడారని తెలిపారు. నేటి యువతకు ఆయన స్ఫూర్తిదాయకమనీ పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ప్రభుగౌడ్, గణేష్‌గౌడ్, దేవమణి, భవాని శంకర్‌గౌడ్, బాగ్యలక్ష్మీ, లత, తిరపతమ్మ, రాముగౌడ్, మహేందర్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ఇస్కాన్‌టెంపుల్‌లో సమావేశం

గన్‌ఫౌండ్రి, ఆగస్టు 18 ప్రభాతవార్త : భగవాన్ శ్రీకృష్ణుడి జన్మాష్టమి వేడుకలను శుక్రవారం అంరగంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు అబిడ్స్ ఇస్కాన్ టెంపుల్, హైదరాబాద్ మేనేజ్‌మెంట్ కన్వీనర్ వరదకృష్ణ దాస్ తెలిపారు. గురువారం అబిడ్స్ ఇస్కాన్ టెంపుల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతియేటా మాదిరిగానే ఈ యేడు కూడా భగవాన్‌శ్రీకృష్ణుడి జన్మాష్టమిన్ని వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లుకూడా పూర్తి చేసినట్లు తెలిపారు. తెల్లవారు జామున అబిషేక కార్యక్రమాలు జరుగుతాయన్నారు. దర్శనం కోసం భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో శంబు విష్ణుదాస్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కన్వీనర్ వరద కృష్ణదాస్

సారస్వతమూర్తి వేటూరి ప్రభాకరశాస్త్రి

చిక్కడపల్లి, ఆగస్టు 18, ప్రభాతవార్త : 'ఎదతెరిపిలేని భాషా కృషి-పరిశోధనలో ప్రామాణికత-సంస్కృతాంధ్రాంగ్ల భాషలలో పాండిత్యం గ్రంథప రిష్కరణలో మేటి-శాసనపరిశోధ నా పరమే శ్వరులు, ఇవన్నీ మూర్తీభవించిన సరస్వ తిరూపం వేటూరి ప్రభాకరశాస్త్రి అని శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం పూర్వ వైస్‌చాన్స్‌లర్ కొలకలూరి ఇనాక్ అన్నారు. ఎందరో మహానుభావులు మధుస్మృతులు కార్యక్రమంలో చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో అధ్యక్షుడు కళావిఎస్.జనార్దనమూర్తి అధ్యక్ష తన సుప్రసిద్ధ సాహితీవేత్త వేటూరి ప్రభాక రశాస్త్రి జయంతి సభ జరిగింది. ఈ సంద ర్భంగా ప్రభాకరశాస్త్రి చిత్రపటానికి నివాళులు అర్పించిన అనంతరం ఆచార్య కొలకలూరి ఇనాక్ మాట్లాడుతూ ప్రభాకరశాస్త్రి ఆధ్యాత్మికవేత్తగా యోగ సాధన చేశారన్నారు. ఆయన ఆదర్శ విమర్శ కులుఅని అన్నారు. అన్నమయ్య కీర్తనలు పరిష్కృతం చేయటమే కాక తెలుగుపై పరిశోధనలు చేసి భాషా చక్రవర్తిగా పేరును సంపాదించారన్నారు. ప్రపంచ సాహితీ చరిత్రలో ప్రాశాంచే వెలుగు ప్రభాకరశాస్త్రి అని, విమర్శకులుగా, నాటక కర్తగా, చరత్రకారులుగా, గొప్ప సాహితీ సంపద అందించారన్నారు. తొలి తెలుగు పదం 'నగబు' అని కనుగొన్న వారు ప్రభాకరశాస్త్రివారేనని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కేశాచార్యులు, అఖిలభారత వికలాంగుల హక్కుల వేదిక అధ్యక్షుడు కొల్లి నాగేశ్వరరావు, గానసభ పాలకమండలి సభ్యురాలు శ్రీలతావర్మ తదితరులు పాల్గొన్నారు.

సర్వాయి పాపన్న స్ఫూర్తితో బహుజన రాజ్యం సాధించాలి

హైదరాబాద్, ఆగస్టు 18, ప్రభాతవార్త : దళితబహుజన విప్లవ వీరుడు సర్దార్‌సర్వాయి పాపన్న స్ఫూర్తితో బడుగుబ లహీనవర్గాలు రాజ్యాధికారం కోసం ఉద్యమించాలిన మోకు దెబ్బ జాతీయ అధ్యక్షులు, గౌడసంఘాల జేఏసీ చైర్మన్ అమరవేణి నర్సాగౌడ్ అన్నారు. గురువారం పాపన్న జయంతి సందర్భంగా జాతీయ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీనవర్గాల ప్రజలు ఐక్యంగా ఉద్యమించి రాజ్యాధికారం సాధించినప్పుడే పాపన్నగౌడ్‌కు నిజమైన నివాళి అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కల్లుగీత కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసి ఐదువేల కోట్లు నిధులు కేటాయించి పాలకవర్గాన్ని నియమిం చాలన్నారు. అలాగే జనగామ జిల్లా పాపన్నజిల్లాగా మానమకరణం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ వర్కింగ్ చైర్మన్ బూర మల్లూర్‌గౌడ్, రాగుల సిద్దిరాములుగౌడ్, పన్నాల మమతాగౌడ్, రాగుల కిరణ్‌గౌడ్, పటేష్ వెంకటేష్‌గౌడ్, ఉపేందర్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

నివాళ్లు అర్పిస్తున్న నర్సాగౌడ్, మల్లూర్‌గౌడ్, సిద్దిరాములుగౌడ్ తదితరులు

పోటీలు క్రీడాకారుల ప్రతిభను ఇనుమడింపజేస్తాయి

నార్సింగి, ఆగస్టు 18, ప్రభాతవార్త : పోటీలు క్రీడాకారుల ప్రతిభను ఇనుమడింపజేస్తాయని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ పేర్కొన్నారు. గురువారం మణికొండ మున్సిపాలిటీ పరిధిలో ఆజాదీకా అమృత్ మహోత్సవంలో భాగంగా చైర్మన్ కస్తూరి నరేందర్ ముదిరాజ్, కమీషన్ ఫర్ ఫల్గుణ్ కుమార్‌లు ఫ్రీడంకప్ పోటీలు నిర్వహించారు. కుస్తీ, కబడ్డి, క్రికెట్ పోటీలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు నూతనోత్తేజాన్ని కలిగిస్తాయన్నారు. గెలుపు, ఓటములను సమానంగా స్వీకరించే గుణంను అలవాటు చేస్తాయన్నారు. ప్రతీ ఇంటిపై ముువ్వన్నెల జెండాలు రెపరెపలాడుతుంటూ కన్నుల పండుగ్గా ఉందన్నారు. నేటి బాలలకు స్వాతంత్ర్య దినం గొప్పతనం గురించి పెద్దలు, గురువులు చెప్పడం వలన వారిలో దేశభక్తి పెరుగుతుందన్నారు. యాంత్రిక జీవనానికి అలవాటు పడి ఆటలు, పాటలలో లభించే తన్మయత్వంను ఆస్వాదించలేకపోతున్నామన్నారు. నేటి సమాజంలో చదువుతో పాటు ఆటలకు కూడా చాలా డిమాండ్ ఉందని, చిన్నారులలోని ఆసక్తిని గుర్తించి తగిన ఆటలో ప్రోత్సహిస్తే మంచి ఫలితాలు వస్తాయని ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ నరేందర్‌రెడ్డి, ఫ్లోర్ లీడర్ రామకృష్ణారెడ్డి, మున్సిపల్ టీఆర్ఏస్ అధ్యక్షులు బుద్దోలు శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు. అలాగే నార్సింగి మున్సిపాలిటీ పరిధిలో జైతం చైర్మన్ రేఖ యాదగిరి నేతృత్వంలో క్రీడా పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేసి అభినందించారు.

కుస్తీ పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్

క్రిష్ణాష్టమి వేడుకలకు ఏర్పాట్లు సిద్ధం

అడ్డగుట్ట, ఆగస్టు 18, ప్రభాతవార్త : శ్రీ క్రిష్ణ జన్మాష్టమి వేడుకలు ఈ నెల 20వ తేదీన మారేడ్‌పల్లిలో ఘ నంగా నిర్వహించేం దుకు ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు కంటోన్మెంట్ నియోజకవర్గం యాదవ సంఘం అ ధ్యక్షుడు, సుమ్రణ్య స్వా మి దేవాలయం చైర్మన్ చిరబోయిన్ సంతోష్ యాదవ్ తెలిపారు. గురువారం మారేడ్‌పల్లిలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో శ్రీ క్రిష్ణ జన్మాష్టమి వేడుకలు మారేడ్‌పల్లిలో 13 సంవత్సరాల నుంచి ఘనంగా నిర్వహిస్తున్నా మన్నారు. ఈ సందర్భంగా మారేడ్‌పల్లి ప్రధాన రహదారుల్లో రంగు రంగుల విద్యుత్ దీపా లతో స్వాగత వేదికలను, వివిధ రకాల దేవతా మూర్తులను ఏర్పాటు చేశా మన్నారు. ఈ సందర్భంగా 20న ఉదయం శ్రీ క్రిష్ణుడికి నైవేద్యం, సాయం త్రం రథయాత్ర ఊరేగింపు బారీ ఎత్తున నిర్వహిస్తున్నామన్నారు. ఈ వేడుక లకు రాష్ట్ర మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, మల్లారెడ్డి, డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్, గ్రేటర్ మేయర్ గద్వాల విజయలక్ష్మి, కంటోన్మెంట్ నియోజకవర్గం ఎమ్మెల్యే జి.సాయన్న టిఆర్ఎస్ ఇన్‌ఛార్జిలు మర్రి రాజశేఖ ర్‌రెడ్డి, తలసాని సాయికిరణ్ యాదవ్, మోండా కార్పొరేటర్ కొంతం దీపికలు పాల్గొనున్నట్లు ఆయన తెలిపారు.

శోభాయమయంగా మారిన మారేడ్‌పల్లి

ఏక్‌నాథ్ దేనిగేకు అభినందనలు తెలిపిన వడ్డేపల్లి

వివేకానందనగర్‌కాలనీ, ఆగస్టు 18, ప్రభాతవార్త : శ్రీ తుల్జా భవాని గొందళి సమాజ్ రాష్ట్ర అధ్యక్షుడు ఏకగ్రీవంగా ఎన్నికైన ఏక్‌నాథ్ దునిగేకు తెలంగాణ టీటీడీ అడ్వైజరీ కమిటీ ఉపాధ్యక్షుడు వడ్డేపల్లి రాజేశ్వరరావు అభినందనలు తెలియజేశారు. వివేకానందనగర్‌లోని వడ్డేపల్లి రాజేశ్వరరావు నివాసంలో ఏకనాథ్ గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి రాష్ట్ర అధ్యక్షునిగా ఎన్నికైనందుకు ఏకనాథ్‌కు శుభాకాంక్షలు తెలుపుతూ శాలువాతో సన్మానించారు. అనంతరం వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ శ్రీ తుల్జా భవాని గొందళి సమాజ్ సంఘం అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు అందజేస్తానని తెలిపారు. బీసీ సంఘర్షణ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబాల మహేష్‌గౌడ్, అశోక్ దునిగే, అనిల్ గరుడమానే పాల్గొన్నారు.

ఏక్‌నాథ్‌ను సత్కరిస్తున్న రాజేశ్వరరావు

'కవిత్రయ భారత కవితా సౌరభం' వ్యాసరచన పోటీల విజేతలు

చిక్కడపల్లి : మానస ఆర్ట్ థియేటర్స్ ఆధ్వర్యంలో నూతనంగా 'సాహితీ జిగీష' లోగో ఆవిష్కరణ, 'కవిత్రయ భారత కవితా సౌరభం' వ్యాసరచన పోటీలో విజేతలకు బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించబోతున్నట్లు ఆ సంస్థ కార్యదర్శి రఘుశ్రీ, ఉపాధ్యక్షురాలు డాక్టర్ లలితవాణి వివరించారు. మొదటి, ద్వితీయ, తృ తీయ బహుమతులను కడియాల ప్రభాకరరావు, డాక్టర్ రాధాశ్రీ, డాక్టర్ నోరి రాజేశ్వరరావు, డి.రమణమ్మ, ప్రత్యేక బహుమతులను బాలగంగాధరయ్య, బండి ఉష, సంతోష్‌కుమార్‌లకు అందించబోతున్నట్లు వివరించారు.

సమస్యలు తెలుసుకుంటున్న కొంతం దీపిక

డ్రైనేజీ శాశ్వత మరమ్మత్తులకు చర్యలు : కొంతం దీపిక

అడ్డగుట్ట, ఆగస్టు 18, ప్రభాతవార్త : మోండా డివిజన్ మారేడ్‌పల్లిలోని వివిధ ప్రాంతాల్లో డ్రైనేజీ సమస్యలు పరిష్కరించేందుకు, శాశ్వత మరమ్మత్తులు చేపట్టేందుకు తగు చర్యలు తీసుకుంటున్నామని మోండా డివిజన్ కార్పోరేటర్ కొంతం దీపిక తెలిపారు. గురువారం ఆమె వెస్ట్ మారేడ్‌పల్లిలోని కస్తూర్బాగాంధీ మహిళా కళాశాల, బంగారు మైసమ్మ టెంపుల్ పరిసర ప్రాంతాల్లో వాటర్ వర్క్సు, సివరేజ్ బోర్డు ఏఈ హాకీం, ఫీల్డ్ ఆఫీసర్ ఇమ్రాన్‌లతో కలిసి పర్యటించి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

ఫ్రీడమ్ కప్ టోర్నమెంట్ ప్రారంభం

నిజాంపేట్, ఆగస్టు 18, ప్రభాతవార్త : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపాలిటీ పరిధి బాచుపల్లి హిల్‌కౌంటీ మైదానంలో భారత స్వత ంత్ర వజ్రోత్సవాల్లో భాగంగా నిర్వహించిన ఫ్రీడం కప్ క్రికెట్ టోర్నమెంట్‌కు గురువారం ఎమ్మెల్యే కెపి వివేకానంద్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ టోర్నమెంట్ మేయర్ టీమ్ వర్సెస్ కమిషనర్ టీంకు మధ్య జరుగుతున్న పోటీ సందర్భంలో కెపి వివేకానంద్ ఇరు జట్లకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మైదానంలో క్రికెట్ ఆడి టీం సభ్యులనుఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో మేయర్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డి, కమిషనర్, కార్పొరేటర్లు, నాయకులు పాల్గొన్నారు.

కార్యకర్తలు అంకితభావంతో పనిచేయాలి

చిక్కడపల్లి, ఆగస్టు 18, ప్రభాతవార్త : టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు అంకితభావంతో పనిచేసి పార్టీ పురోభివృద్ధికి పాటుపడాలని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ అన్నారు. గురువారం రాత్రి రామ్‌నగర్ చౌరస్తాలో ఆ పార్టీ రామ్‌నగర్ డివిజన్ అధ్యక్షుడు ఆర్.మోజెస్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఠాగోపాల్‌తో పాటు టిఆర్ఎస్ యువనేత ముఠాజైసింహా తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్. జయదేవ్, గోకా నవీన్, ఎం.దామోదర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కంటోన్మెంట్ గ్రౌండ్‌ను పరిశీలిస్తున్న ఓఎస్‌డి, మర్రి రాజశేఖర్‌రెడ్డి, జె.ఎం. ఆర్.తదితరులు

జెబిఎస్ వద్ద కేటిఆర్ సభను పర్యవేక్షించిన ఓఎస్‌డి

అడ్డగుట్ట, ఆగస్టు 18, ప్రభాతవార్త : ఎం.సి.హెచ్. తొలి మేయర్ కొరివి క్రిష్ణ ఎస్వామి ముదిరాజ్ విగ్రహాన్ని సికింద్రాబాద్ జెబిఎస్ వద్ద నూతనంగా ఏర్పాటు చేశారు. ఈ విగ్రహ ఆవిష్కరణకు శుక్రవారం మధ్యాహ్నం రాష్ట్ర మంత్రి కేటిఆర్ ఆవిష్కరించానున్నారు. ఈ సందర్భంగా నిర్వహించే సభా వేదికను, కొరివి క్రిష్ణఎస్వామి విగ్రహ ఏర్పాట్లను గురువారం మంత్రి కేటిఆర్ ఓఎస్‌డి మాధవరెడ్డి, మల్కాజిగిరి పార్లమెంట్ టిఆర్ఎస్ ఇన్‌ఛార్జి మర్రి రాజశేఖర్‌రెడ్డి, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డి, మాజీ బోర్డు సభ్యుడు పాండు యాదవ్, క్రిష్ణ స్వామి సేవా సమితి చైర్మన్ పిట్ల నాగేశ్ ముదిరాజ్‌లు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

బేగంపేట, ఆగస్టు 18, ప్రభాతవార్త : పేద సంక్షేమం ప్రభుత్వ ధ్యేయమని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. గురువారం సికింద్రాబాద్ ఆర్డీవో కార్యాలయంలో నూతన పెన్షన్‌ల మంజూరు పత్రాలను మంత్రి అందజేసారు. ఈ సందర్భంగా మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్రం రాక ముందు 75రూపాయల పెన్షన్ ఆ తరువాత రూ 200లు పెన్షన్ ఉండేదని, తెలంగాణా ప్రత్యేక రాష్ట్రం ఆవిర్భావం తరువాత ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు రూ2016లు పెన్షన్‌ను పెంచారని మంత్రి గుర్తు చేసారు. వికలాంగులు, ఒంటరి మహిళలకు పెన్షన్‌లు అందిస్తున్నారని, రాష్ట్రంలో ప్రస్తుతం 36లక్షల మందికి పెన్షన్లు అందుతున్నాయని అన్నారు. సికింద్రాబాద్ ఆర్డీవో కార్యాలయం పరిధిలో 16540మందికి నూతనంగా పెన్షన్లు మంజూరు చేసామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ చీరె సుచిత్రా శ్రీకాంత్, ఆర్డీవో వసంత,లబ్దిదారులు పాల్గొన్నారు.

యువకుడికి అరుదైన శస్త్రచికిత్స

వివేకానందనగర్‌కాలనీ, ఆగస్టు 18, ప్రభాతవార్త : సైనసైటీస్ ద్వారా చూపు కోల్పోయిన యువకుడికి కెపిహెచ్‌బి కాలనీలోని రావుస్ ఇఎన్టీ హాస్పిటల్ వైద్య బృందం అరుదైన శస్త్ర చికిత్స నిర్వహించి వారం రోజుల్లో చూపు తెప్పించారు. తిరుపతికి చెందిన మోహిత్ అనే యువకుడు తీవ్ర తలనొప్పితో కంటి చూపు కోల్పోయి బాధపడుతూ కెపిహెచ్‌బికాలనీలోని రావుస్ ఇఎన్టీ ఆసుపత్రిలో చికిత్స కోసం ఈ నెల 10వ తేదీన చేరాడు. వైద్య పరీక్షలు చేసిన డాక్టర్లు సైనాసైటీస్ ద్వారా చూపు కోల్పోయినట్లు నిర్ధారణకు వచ్చారు. దీంతో శస్త్ర చికిత్స చేసి వారం రోజుల్లో తిరిగి కళ్ళు వచ్చేలా చేశారు. ఈ సందర్భంగా రావుస్ ఇఎన్టీ ఆసుపత్రి ఎండి డాక్టర్ జివిఎస్‌రావు మాట్లాడుతూ ప్రపంచ చరిత్రలోనే అరుదైన శస్త్ర చికిత్సగా దీన్ని పరిగణలోకి తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. ఎక్కువగా చిన్న పిల్లల్లోనే ఈ వ్యాధి లక్షణాలు కనిపిస్తాయని తెలియజేశారు.

మునుగోడులో బిసిలకే టికెట్ కేటాయించాలి

మొదట అభ్యర్థిని ప్రకటించిన పార్టీకే మద్దతిచ్చి గెలిపిస్తాం 14 బిసి సంఘాల సంయుక్త ప్రకటన

హైదరాబాద్, ఆగస్టు 18, ప్రభాతవార్త : మునుగోడు ఉప ఎన్నికల్లో ఏపార్టీ మొదటబిసి అభ్యర్థిని ప్రకటిస్తుందో ఆపార్టీకే మద్దతిచ్చి గెలిపించు కుంటామని 14 బిసి సంఘాల ముక్తకంఠంతో ప్రకటించాయి. మునుగోడులో 2 లక్షల 20వేల కోట్లలో ఒకలక్ష 35వేల మంది బిసి ఓటర్లే ఉన్నారన్నారు. ఈమేరకు గురువారం బిసి సంక్షేమసంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ లాల్‌కృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ, యువజన సంఘం అధ్యక్షులు నీలం వెంకటేష్‌తోపాటు వివిధ బిసిసంఘాల నేతలు పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మునుగోడులో 90శాతంమంది ఎస్సీ,ఎస్టీ,బిసిలు ఉంటే కేవలం 10శాతమే అగ్రకులాలను వారు ఉన్నారన్నారు. ప్రధానంగా గౌడ్స్, ముదిరాజ్, యాదవ, కురుమ, పద్మశాలి, కుమ్మరి, విశ్వబ్రాహ్మణ, వడ్డెర, రజక, నాయి బ్రాహ్మణ తదితర కులాలకు చెందిన ఓటర్లు అధికంగాఉన్నారన్నారు. అగ్రకులాలైన రెడ్డిలు కేవలం 6500 మంది ఓటర్ల మాత్రమే ఉన్నారని, వెలమలు వెయ్యిమంది కూడా లేరన్నారు. కానీ స్వతంత్రం వచ్చినప్పటి నుంచి ఎప్పుడు రెడ్లు వెలమలు ఎమ్మెల్యేలుగా అయ్యారని బిసిలకు ఒక్కసారి కూడా అవకాశం ఇవ్వలేదన్నారు. అయితే నేడు మునుగోడులో బిసివాదం బలంగా ఉందని పార్టీలు జరిపిన సర్వేల్లో కూడా బిసిలకు టికెట్ ఇస్తేనే గెలుస్తారని రిపోర్టుల్లో తెలుపుతున్నాయన్నారు. కావున అన్ని పార్టీల్లో బలమైన బిసి అభ్యర్థులు ఉన్నారని ప్రధాన పార్టీలు ఎవరు బిసిలకు టికెట్లు ఇచ్చినా ప్రచారం చేసి గెలిపించి తీరుతామన్నారు. ఈసమావేశంలో తెలంగాణ బిసి సంఘం అధ్యక్షులు రాంకోటి, బిసి ఐక్యవేదిక అనంతయ్య, బిసి సంఘర్షణ సమితి కూనూరు నర్సింహ్మాగౌడ్, ఉదయ్ నేత తదితరులు పాల్గొన్నారు.

అభివాదం చేస్తున్న గుజ్జకృష్ణ, లాల్‌కృష్ణ, నీలం వెంకటేష్ తదితరులు

కళాదర్బార్ ఎన్టీఆర్ పురస్కారాల ప్రదానోత్సవం

రవీంద్రభారతి, ఆగస్టు 18, ప్రభాతవార్త : ప్రముఖ సాంస్కృతిక సంస్థ కళాదర్బార్ హైదరాబాద

ఓయూ ప్రొ. రోజారాణి సస్పెన్షన్‌ను ఎత్తివేయాలి - బహుజన విద్యార్థి సంఘాల నేతలు

తార్నాక, ఆగస్టు 18, ప్రభాతవార్త : ఓయూ ప్రొ. రోజారాణి సస్పెన్షన్‌ను ఎత్తివేయాలని బహుజన విద్యార్థి సంఘాల నేతలు డిమాండ్ చేశారు. ఓ.యూ ఐసిఎస్ఎస్ఈర్ సెమినార్ హాల్లో బహుజన విద్యార్థి సంఘాల జాక్ చైర్మన్ వేల్పుల సంజయ్ ఆద్వర్యంలో చర్చాగోష్టి నిర్వహించి సస్పెన్షన్‌ను ఎత్తివేయాలని ఏకగ్రీవ తిర్మాణం చేశారు. ఈ సందర్భంగా ప్రొ. నతానియల్ మాట్లాడుతూ ప్రొ.రోజారమణిని అకారణంగా సస్పెన్స్ చేశారని ఆమెను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. వేల్పుల సంజయ్ మాట్లాడుతూ రోజా రాణిని సస్పెన్షన్‌ను ఎత్తివేసేంత వరకు తమ ఉద్యమం ఆగదన్నారు. ఈ కార్యక్రమంలో జాక్ చైర్మన్ కొత్తపల్లి తిరుపతి, పులిగంటి వేణుగోపాల్, అంబేద్కర్, శరత్‌నాయక్, బోయకుమార్, శంకరయ్య, డా. సుమన్, నాయుడు, రవికుమార్, రమేష్, జోషి, రహేమాన్, సందీప్, స్వామి, మధు, రాజు, సంతోష్‌కుమార్, మహేష్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

అభివాదం చేస్తున్న నాయకులు

గౌడ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా సంపత్‌గౌడ్ నియామకం

పేట్‌బషీరాబాద్, ఆగస్టు 18, ప్రభాతవార్త : తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా కుత్బుల్లాపూర్‌కు చెందిన సూదుల సంపత్‌గౌడ్ రాష్ట్ర అధ్యక్షుడు నాగరాజుగౌడ్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా సంపత్‌గౌడ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో రాష్ట్ర కార్యదర్శిగా నియమించినందుకు నాగరాజుగౌడ్, రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులకు కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణరాష్ట్రం ఏర్పడిన తరువాత గౌడ జాతికి అన్యాయం జరుగుతోందని, టాక్‌బండ్‌పై సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం ఏర్పాటు చేస్తానని ఇచ్చిన హామీని సీఎం కేసీఆర్ విస్మరించారన్నారు. ప్రభుత్వం గౌడ సంఘం అభివృద్ధికి గౌడ బంధు ప్రకటించాలన్నారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీకాంత్‌గౌడ్, భాస్కర్‌గౌడ్, బాలయ్య, శివలింగం గౌడ్, బాబురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తెలుగు విశ్వవిద్యాలయ అఖిల భారత నృత్యోత్సవ-సదస్సు

నాంపల్లి, ఆగస్టు 18, ప్రభాతవార్త : 75 వసంతాల భారత స్వాతంత్ర్య వజ్రోత్సవ ద్విసప్తాహ వేడుకల్లో భాగంగా నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్ వద్దనున్న పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళామందిరంలో గురువారం ఉదయం రెండురోజులపాటు భారతీయం శీర్షికన జరుగుతున్న అఖిల భారత నృత్యోత్సవ సదస్సులు, రవీంద్రభారతి ప్రధాన మందిరంలో రాత్రి నృత్యోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. విశ్వవిద్యాలయం ఉపా ధ్యక్షుడు ఆచార్య తంగెళ్ల కిషన్‌రావు, రిజిస్ట్రార్ ఆచార్య భట్టురమేష్‌లతో పాటు ప్రముఖ నృత్య కళాకారులు వేదాంతం రామలింగశాస్త్రి తదితరులు ముందుగా నటరాజస్వామికి పులమాలలతో పుష్పాంజలి సమర్పించి సదస్సులను లాంఛనంగా ప్రారంభించారు. ఈనాటి సదస్సులో క్షేత్రయ్య పదబంధంపై ఆచార్య అరుణభిక్షు పత్రసమర్పణ చేయగా, పేరిణి నాట్యం తెలంగాణ నృత్యంపై సునీల ప్రసంగించారు. నా రూపకాల నుండి కొన్ని అనే అంశంపై కూచిపూడి సిద్ధేంద్ర కళాపీఠం ప్రిన్సిపాల్ డా. వేదాంతం రామలింగశాస్త్రి తన ప్రదర్శనల అనుభవాలను సోదాహరణం ప్రదర్శనాపూర్వక ప్రసంగం కావించి సభికులను ఆకట్టుకు న్నారు. ఈ సదస్సులకు నృత్యశాఖాధిపతి డా. వనజ ఉదయ్ అధ్యక్షత వహించగా విజయ్‌పాల్ సమన్వయకర్తగా వ్యవహరించారు. రాత్రి రవీంద్రభారతి ప్రధాన మందిరంలో జరిగిన తెలుగు విశ్వవిద్యాలయ అఖిల భారత నృత్యోత్సవాల్లో భాగంగా జరిగిన సభాకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ ప్రభుత్వ బిసి సంక్షేమశాఖ ప్రధాన కార్యదర్శి బుర్ర వెంకటేశం విచ్చేసి విశిష్ట అతిథులు విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు ఆచార్య తంగెడ కిషన్‌రావు, రిజిస్ట్రార్ ఆచార్య భట్టురమేష్, నాట్యగురు వులు కళాకృష్ణ, వనజ ఉదయ్ తదితరులతో కలిసి తెలుగు విశ్వవిద్యాలయం రూపొందించిన ప్రత్యేక సంచిక నాట్యరమణీయంను ఆవిష్కరించి, గురుసత్కారంలో భాగంగా ప్రఖ్యాత నాట్యగురువు లు పసుమర్తి రామలింగశాస్త్రి, జయలక్ష్మిలను ఘనంగా సత్కరించి ఈనాటి వివిధ నాట్యప్రదర్శనల్లో పాల్గొన్న కళాకారులను ఎంతగానో అభినందించారు.

ప్రదర్శనలో దృశ్యాలు

పాతబస్తీలో నకిలీ నోట్లు చెలామణి చేస్తున్న ఇద్దరు యువకులు అరెస్ట్

చార్మినార్, ఆగష్టు 18, ప్రభాతవార్త : హైదరాబాద్ పాతనగరంలో నకిలీ నోట్లు చెలామణి చేస్తున్న ఓ ముఠాకు చెందిన ఇద్దరు వ్యక్తులను సౌత్ జోన్ టాస్క్‌ఫోర్సు పోలీసులు,మీర్‌చౌక్ పోలీసులు కలిసి అదుపులోకి తీసుకునా న్నారు.వారి వద్ద నుంచి రెండు లక్షల యాభై వేల రూపాయలు విలువ చేసే 100,200,500,2000 రూపాయల నకిలీ నోట్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.పాతబస్తీ పురానీహవేలిలో గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో సౌత్‌జోన్ డిసిపి పి.సాయి చైతన్య కేసుకు సబంధించిన వివరాలను వెల్లడించారు. కర్ణాటక లోని హుల్‌సూర్ ప్రాంతానికి చెందిన సాకేర్ కంప్యూటర్‌తో జిరాక్స్ సెంటర్‌ను నిర్వహిస్తున్నాడు. సునాయాసంగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశ్యంతో షాకీర్ ప్రింట్ నకిలీ ఇండియాకు చెందిన 100,200,500,2000 రూపాయలను తయారు చేస్తున్నాడు.కాగా మహారాష్ట్రలోని లాథూర్‌కు చెందిన సయ్యద్ అన్సారీ (27),హైదరాబాద్ పాతబస్తీ వట్టెపల్లి ప్రాంతానికి చెందిన స్కూల్ బ్యాగ్‌ల మేకర్ షేక్ ఇమ్రాన్ (33)లతో కలిసి షాకేర్ ముఠాగా ఏర్పడి ఇండియాకు చెందిన నకిలీ నోట్లను చెలామణి చేస్తున్నారు.కాగా సౌత్ జోన్ టాస్క్‌ఫోర్సు పోలీసులు,మీర్‌చౌక్ పోలీసులు కలిసి గురువారం ఇమ్లీబన్ బస్ స్టేషన్ అవుట్ గేటు వద్ద సయ్యద్ అన్సారీ,షేక్ ఇమ్రాన్‌లను పోలీసులు అదుపులోకీ తీసుకున్నారు.వారి వద్ద నుంచి నకిలీ ఇండియా కరెన్సీ రెండు లక్షల యాభై వేల రూపాయలను స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు.పరారీలో ఉన్న షాకేర్ కోసం పోలీసులు గాలిస్తున్నా రు. విలేకర్ల సమావేశంలో సౌత్‌జోన్ టాస్క్‌ఫోర్సు అడిషనల్ డిసిపి స్నేహ మెహరా,మీర్‌చౌక్ ఎసిపి ప్రసాదరావు, మీర్‌చౌక్ సిఐ ఎం.అప్పలనాయుడు, సౌత్‌జోన్ టాస్క్‌ఫోర్సు అధికారులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతుల ప్రదానం

యూసుఫ్‌గూడ, ఆగష్టు 18, ప్రభాతవార్త : 75వ స్వాతంత్ర్య భారత దినోత్సవాలు సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు జూబ్లిహిల్స్ నియోజకవర్గంలో టిఆర్ఎస్ హైదరాబాద్ జిల్లా టిఆర్ఎస్ అధ్యక్షులు మాగంటిగోపినాథ్ ఆధ్వర్యంలో ఫ్రీడమ్ కప్ క్రికెట్ టోర్నమెంటు నిర్వహించారు. నియోజకవర్గంలోని అన్ని డివిజన్‌లకు చెందిన యువత ఈటోర్నమెంటులో పాల్గొన్నారు. ఫైనల్ మ్యాచ్‌లో శ్రీనగర్ కాలనీకి చెందిన టీమ్ విజేతగా నిలిచింది ఎర్రగడ్డ టీమ్ రన్నర్‌గా నిలవగా, 3వస్థానంలో షేక్‌పేట్, నాలుగవ స్థానంలో బోరబండటీమ్ నిలవడం జరిగింది. విజేతలుగా నిలిచిన టీమ్‌లకు టిఆర్ఆ స్ పార్టీ సెక్రటరీ జనరల్ కేశవరావు, మాజీ ఆంధ్ర రంజి జూనియర్ సెలక్షన్ కమిటిచైర్మన్ చాముం దేశ్వరి నాథ్‌లు పాల్గొని గెలిచిన జట్లకు రూ.2లక్షలు, రన్నర్‌గా నిలిచిన జట్టుకు రూ.1లక్ష, 3స్థానం, 4స్థానంకు నిలిచిన జట్టుకు రూ.50వేలు చొప్పున నగదు బహుమతి ఇవ్వడం జరిగింది. ఈకార్య క్రమంలో కార్పోరేటర్‌లు సిఎన్‌రెడ్డి, దేదివ్య విజయ్‌కుమార్, రాజ్‌కుమార్ పటేల్, మన్నె కవితా రెడ్డి, సంగీతయాదవ్, డివిజన్ టిఆర్ఎస్ అధ్యక్షులు మన్సూర్, డి.సంజీవ, కృష్ణమోహన్, విజయ్‌కుమా ర్, జిటియస్ దేవాలయం చైర్మన్ చిన్నరమేష్, సింగారి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు కప్ అందజేస్తున్న కేశవరావు

ఇంటర్వ్యూలు-ప్రయోగాలు' పుస్తకావిష్కరణ

చిక్కడపల్లి, ఆగస్టు 18, ప్రభాతవార్త : బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో 'ఇంటర్వ్యూలు-ప్రయోగాలు' పుస్తకావిష్కరణ కార్యక్రమం గురువారం రాత్రి జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ ఆర్.లింబాద్రి హాజరై ఆవిష్కరించగా సభకు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పూర్వ చైర్మన్, డాక్టర్ బిఆర్.అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం సోషల్ సైన్సెస్ డీన్ ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాహిత్య అకాడమి చైర్మన్ జూలూరి గౌరీశంకర్, సీనియర్ పాత్రికేయులు ఎస్.కుమార్, పిఎస్ఎన్.మూర్తి, ఎపి యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ కార్యదర్శి మండెల శ్రీరామమూర్తి తదితరులు పాల్గొన్నారు.

పుస్తకాన్ని ఆవిష్కరించిన దృశ్యం

ఉత్కంఠ మ్యాచ్‌లో విజయం సాధించిన బండ్లగూడ జాగీర్ మేయర్ టీం

నార్సింగి, ఆగస్టు 18, ప్రభాతవార్త : ఆజాదీకా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా గురువారం బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ పరిధిలోని బిఎంఆర్ క్రికెట్ మైదానంలో నిర్వహించిన క్రికెట్ మ్యాచ్ ఆద్యాంత ఉత్కంఠగా సాగింది. కార్పోరేషన్ పరిధిలోని కార్పోరేటర్లంతఆ కలిసి మేయర్ మహేందర్‌గౌడ్ టీంగా, మున్సిపల్ సిబ్బంది అంతా కలిసి కమీషనర్ టీంగా ఫ్రీడంకప్ క్రికెట్ మ్యాచ్ ఆడారు. టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన మేయర్ టీం 10. ఓవర్లలో 87.రన్స్ చేసింది. ఇందులో శ్రీకాంత్‌రెడ్డి(22), టింకురెడ్డి(22)లు టాప్ స్కోర్లు చేశారు. అనంతరం బ్యాటింగ్ చేసిన కమీషనర్ టీం ఆదిలో వేగంగా పరుగులు చేసి గెలుపు తమదే అన్న ఆశలు కల్పించారు. ఈ టీంలో డిఇ యాదయ్య, శానిటరీ ఇన్‌స్పెక్టర్ నరేష్‌లు విజయం కోసం అద్భుతంగా పోరాడారు. కానీ చివరి వరకు మైదానంలో నిలువలేక ఆలౌట్ అయ్యారు. దీంతో 8.పరుగుల తేడాతో మేయర్ మహేందర్‌గౌడ్ టీం విజయం సాధించింది. దీంతో మేయర్ టీం సభ్యులంతా బ్యాట్లు, కప్‌లతో డీజే పాటలకు నృత్యాలు చేసి విజయంను ఆస్వాదించారు. ఈ సందర్భంగా మేయర్ మహేందర్‌గౌడ్ మాట్లాడుతూ స్వాతంత్ర్య రజోత్సవాలలో భాగంగా సరదాగా క్రికెట్ పోటీలు పెట్టి మున్సిపల్ సిబ్బంది, కార్పోరేటర్లలో ఆనందాన్ని నింపారన్నారు. ఎన్నికల పోటీలే కాదు క్రికెట్ పోటీలలో కూడా గెలుపు మాదే అని మా కార్పోరేటర్లు నిరూపించుకున్నారని తెలిపారు. కమీషనర్ టీం సైతం అద్భుతంగా ఆడిందని, ఓ దశలో మేము ఓడిపోతామనుకున్నా మా బౌలర్లు కట్టుదిట్టంగా బంతులు వేసి గెలిపించారన్నారు. జట్టు సభ్యులంతా సమిష్టిగా రాణించడం వల్లనే మేము గెలిచామని మేయర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పోరేషన్ టీఆర్ఎస్ అధ్యక్షులు సురేష్‌గౌడ్, కార్పోరేటర్లు అస్లాం, నాయకులు సయ్యద్ ఖాజా, పాండు, పెంటయ్య, వెంకటేష్, టింకు, ప్రవీణ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

విజేతలుగా నిలిచిన మేయర్ మహేందర్‌గౌడ్ టీం

డ్రంక్ అండ్ డ్రైవ్‌కేసులో ముగ్గురికిజైలు శిక్ష, 19 మందికి జరిమానా

చిక్కడపల్లి, ఆగస్టు 18, ప్రభాతవార్త : చిక్కడపల్లి ట్రాఫిక్ పోలీసుస్టేషన్ పరిధిలో మద్యం సేవించి వాహనాలను నడుపుతున్న కేసులో పట్టుబడ్డ ముగ్గురు వ్యక్తులకు జైలుశిక్షతో పాటు 19 మందికి జరిమానా విధించారు. నగరంలోని రెండు పోలీసుస్టేషన్‌ల పరిధితో పాటు మూడో సారి చిక్కడపల్లి పరిధిలో పట్టుబడ్డ ఓ వ్యక్తికి 10 రోజుల జైలుశిక్షతో పాటు రూ.3200 జరిమానాను నాంపల్లి 4వ మెట్రోపాలిటిన్ కోర్టు న్యాయమూర్తి విధించారు. ట్రాఫిక్ సిఐ నాను నాయక్ తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. సయ్యద్ ఆసిఫ్‌కు మూడు రోజుల జైలు శిక్షతో పాటు రూ.2100 ఫైన్, నవీన్‌కు రెండు రోజుల జైలుశిక్షతో పాఉ రూ.2100 ఫైన్, మూడోసారి పట్టుబడ్డ మహేష్‌కు 10రోజుల జైలుశిక్షతో పాటు ఫైన్ విధించారు. అదే విధంగా మరో 19 మందికి రూ.2100 చొప్పున ఫైన్ విధించినట్లు వివరించారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన వారు జైలుకు వెళ్లాల్సి వస్తుందని, అందుకే ఎవరూ కూడా మద్యం సేవించి వాహనాలు నడపవద్దని సిఐ నానునాయక్ హెచ్చరించారు.

భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి సమావేశం

అఫ్జల్‌గంజ్, ఆగస్టు 18, ప్రభాతవార్త : ప్రశాంత వాతావరణంలో వినాయకనవరాత్రి ఉత్సవాలను జరుపుకోవాలని,అందుకు ప్రజలు, పోలీసులకు, అన్నివిభాగాల అధికారులకు, సహకరించాలని నగర పోలీసు కమీషనర్ సివి.ఆనంద్ కోరారు.ఈమేరకు భాగ్యనగర్ గణేష్‌ఉత్సవ సమితి ఆద్వర్యంలో ట్రై కమీషనరేట్ల పోలీసు కమీషనర్లు,మహానగరపాలకసంస్థ కమీషనర్, జలమండలి ఇడి, విద్యుత్‌శాఖ, ఆర్.అండ్.బి, ఆర్‌టిసి తదితర విభాగాల అధికారులు హాజరయ్యారు. ఈసందర్భంగా సి.వి.ఆనంద్ మాట్లాడుతూ ఈనె 31వ తేదిన ప్రారంభమై సెప్టెంబర్ 9వ తేదిన నిమజ్జనంతో ఉత్సవాలను ముగిస్తాయన్నారు.అన్ని ప్రభుత్వ విభాగాల అధికారులకు మండపాల నిర్వాహకులు సహకరించాలన్నారు. ఈ సమావేశంలో భాగ్యనగర్ గణేష్ ఉత్సవసమితి అధ్యక్షులు రాఘవరెడ్డి, ప్రధాన కార్యదర్శి డాక్టర్ భగవంత్‌రావు, కరోడిమల్ నర్సింగ్‌పూరియా పోలీసు ఉన్నతాధికారులు,నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

గౌడ కులస్థుల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి - ఎమ్మెల్యే ముఠా గోపాల్

ధర్మాచౌక్, ఆగస్ట్ 18, ప్రభాతవార్త : గౌడ కులస్థుల సంక్షేమం కోసం టీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తోందని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ స్పష్టం చేశారు. గురువారం సర్వాయి సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాలు గౌడసంఘం ఆధ్వర్యంలో కవాడిగూడలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గోపాల్ మాట్లాడుతూ సర్వాయి పాపన్న దొరలను, భూస్వాములను రాజులను, వ్యతిరేకించి, సొంత సైన్యాన్ని ఏర్పాటుచేసుకుని కులమతాలకు అతీతంగా అందరినీ చేరదీశారని గుర్తు చేశారు. భూస్వాముల వద్ద సంపదను పేదలకు పంచి, ప్రజలందరితో సర్దార్ అని పిలిపించుకున్న గొప్ప వ్యక్తి సర్వాయి పాపన్న గౌడ్ అని కొనియాడారు. సార్వాయి పాపన్న చరిత్రను తెలియచేసేందుకే తెలంగాణ ప్రభుత్వం ఆ మహనీయుని జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ యువనేత ముఠా జైసింహ, కవాడిగూడ గౌడ సంఘం నాయకులు లింగాల ప్రకాష్‌గౌడ్, దూడల రవిగౌడ్, మద్దెల చంద్రయ్యగౌడ్, అంజయ్యగౌడ్, ఆమ్‌ఆద్మీ నాయకురాలు ఇందిరాశోభన్ తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE PRL SENIOR CIVIL JUDGE, ANANTHAPURAMU
O.S.No: 01/2021
Between:
P.Gopinath ..... Plaintiff
And
1) P.Sreekar and 8 others ... Defendants
Notice to D1 to D9
To,
D1: P.Sreekar, S/o P.Kasinatha Sastry, Aged 53 years, Hindu.
D2: P.Mathunga Lakshmi, D/o P.Kasinatha Sastry, Aged 59 years, Hindu.
D3: P.Annapurna, D/o P.Kasinatha Sastry, Aged 57 years, Hindu.
D4: P.Savitramma, W/o Late P.Kasinatha Sastry, Aged 80 years, Hindu.
1 to 4 R/o # G1, Lahari Apartments, Near Padmavathi Kalyana Mandapam, Geetha Nagar, Dr.A.S.Rao Nagar, Hyderabad - 500062. (T.S)
D5: P.Neelkamal, D/o P.Rama murthy, Aged 53 years, Hindu.
D6: P.Narendra, S/o P.Rama murthy, Aged 50 years, Hindu.
D7: P.Hemamalini, D/o P.Rama murthy, Aged 48 years, Hindu.
D8: P.Gowthami, D/o P.Rama murthy, Aged 45 years, Hindu.
D9: P.Lakshmidevamma, W/o P.Ramamurthy, Aged 76 years, Hindu.
5 to 9 R/o Flat No: 1001, 10th Floor, Block II, Wind Shine Apartments, Narsinghi, Hyderabad - 500075. (T.S)
పై నెంబరు దావాలోని ప్రతివాదులు అయిన మీ హాజరు నిమిత్తం పై కోర్టువారు 02/09/2022వ తేదీన వాయిదా వేసినారు. కావున ఆ దినం ఉదయం 10.30 గంటలకు మీరు స్వయంగా గానీ లేక వకీలు ద్వారా గానీ హాజరై ఏమైనా ఆక్షేపణలు ఉన్నయెడల తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు అని తెలియజేయడమైనది.
"కోర్టు వారి ఉత్తర్వుల మేరకు"
V.Bharadwaja Padmanabha Teja
Advocate, Ananthapuramu.
Cell : 97007 13342

కొత్త ఆలోచనలతో విద్యార్థులు దేశప్రగతికి తొడ్పడాలి :శ్రీకాంత్‌సిన్హా

హైదరాబాద్, ఆగస్టు 18, ప్రభాతవార్త : విద్యార్థులు కొత్త ఆలోచనలతో దేశ అభివృద్ధి, సహజ ప్రగతికి తొడ్పడాలని టాస్క్ సీఇవో శ్రీకాంత్ సిన్హా అన్నారు. అవంతి పీజీ కళాశాల మూసారాంబాగ్ ఆధ్వర్యంలో 'ఐడయేతోన్ 2022' అనే కార్యక్రమాన్ని గురువారం అవంతి కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఇతర దేశాలపై ఆసక్తి చూపకుండా మన దేశంలో ఉన్న వనరులతో మరిన్ని అత్భుతమైన పరిశోధనలు చేసి దేశాభవృద్ధి తోడ్పాడాలని సూచించారు. ప్రతి విద్యార్థి లక్ష్యంతో ముందుకు సాగినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రస్తుతం మార్కెట్‌లో విద్యార్థులకు విద్యావకాశాలు మెండుగా ఉన్నాయని, బలహీనతను దూరం చేసి మెదడును పదును పెట్టాలని సూచించారు. ఎన్ని డిగ్రీలు పొందామన్నది ముఖ్యం కాదని, ఎంత సంస్కారం నేర్చుకున్నామన్నదే ముఖ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉస్మానియా యూనివర్సిటీ ఐక్యూఏసీ పిఆర్‌వో డాక్టర్ శ్రీనివాసులు, అవంతి విద్యాసంస్థల హెచ్‌ఆర్ డైరెక్టర్ డాక్టర్ జయప్రద, సెక్రటరీ సాయిరామ్, ప్రిన్సిపాల్ డాక్టర్ అప్పారావు,కళాశాల పాలనాధికారి మోహన్,ఎంబిఎ హెచ్‌వోడి కె.రేణుక, ఎంసిఎ ఇన్‌చార్జి అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అవంతి కళాశాల టాస్క్‌తో ఎంవోయూ చేసుకుంది. ఈ సందర్భంగా ఐడియా ప్రజెంటేషన్‌లో గెలుపొందిన వారికి నగదు బహుమతులు ప్రదానం చేశారు.

అవంతి కళాశాల టాస్క్‌తో ఎంవోయూ చేసుకుంటున్న టాస్క్ సీఇవో శ్రీకాంత్ సిన్హా, కళాశాల సెక్రటరీ సాయిరామ్, చిత్రంలో డాక్టర్ జయప్రద తదితరులు

లేజర్‌రన్ నేషనల్ ఛాంపియన్‌షిప్‌లో 5పథకాలు కైవసం

తెలంగాణ మోడ్రన్ పెంటాథ్లాన్ అసోసియేషన్

హైదరాబాద్, ఆగస్టు 18, ప్రభాతవార్త : మోడ్రన్ పెంటాథ్లాన్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా, మోడ్రన్ పెంటాథ్లాన్ ఫెడరేషన్ ఆఫ్ మహారాష్ట్ర సంయుక్తంగా నిర్వహించిన లేజర్‌రన్ నేషనల్ ఛాంపియన్ షిప్‌లో తెలంగాణ మోడ్రన్ పెంటాథ్లాన్ అసోసియేషన్ ఐదుపథకాలు సాధించినట్లు తెలిపింది. ఈ మేరకు గురువారం అసోసియేషన్ అధ్యక్షులు ప్రవీణ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ..ఆగస్టు 15న పూణేలోని శివచత్రపతి స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో జరిగిన లేజర్‌రన్ చాంపియన్ షిప్‌లో తెలంగాణ నుంచి 20 మంది ప్రతినిధుల పాల్గొనగా వీరిలో ఐదుగురు పథకాలం సాధించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. జూనియర్ బాలికల కేటగిరిలో కొత్తపల్లి అఖిల మహిళా కేటగిరిలో శాలిని స్వర్ణపథకాలు సాధించగా, మాస్టర్స్ ఏ పురుషుల కేటగిరిలో వంశీధర్, జూనియర్ బాలికల కేటగిరిలో రక్షిత సిల్వర్ పథకాలు, వరుణ్‌కుమార్ కాంస్య పథకం సాధించడం జరిగిందని పేర్కొన్నారు.

పథకాలు సాధించిన విద్యార్థులు

పేదల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్న ప్రభుత్వం

చార్మినార్, ఆగష్టు 18, ప్రభాతవార్త : పేద ప్రజల అభ్యున్నతి కోసం ప్రభుత్వం అన్ని విధాల కృషి చేస్తున్నదని మొగల్‌పుర డివిజన్ టిఆర్ఎస్ అధ్యక్షులు పుప్పాల రాధాకృష్ణ పటేల్ అన్నారు. చార్మినార్ నియోజకవర్గానికి చెందిన పి.లలితకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన ఇరవై ఒక్క వేల రూపాయల చెక్కును ఆయన గురువారం సీనియర్ టిఆర్ఎస్ నాయకులు విజయ్ కుమార్‌తో కలిసి అందజేశారు.ఈ సందర్భంగా రాధాకృష్ణ మాట్లాడుతూ సిఎంఆర్ఎఫ్ పథకం పేద ప్రజలకు వరం లాంటిందని,టిఆర్ఎస్ ప్రభుత్వం పేద,బడుగు,బలహీన వర్గాల ప్రజల సంక్షేమం కోసం పాటు పడుతున్నదని తెలిపారు.టిఆర్ఎస్ నాయకులు సి.సరిత,మణికొండ విజయ్ కుమార్‌లు కార్యక్రమంలో పాల్గొన్నారు.

లబ్దిదారునికి మొగల్‌పుర డివిజన్ టిఆర్ఎస్ అధ్యక్షులు పుప్పాల రాధాకృష్ణ పటేల్ సిఎంఆర్ఎఫ్ చెక్కును అందజేస్తున్న దృశ్యం

నాయీ బ్రాహ్మణ సేవా సంఘం నూతన కార్యవర్గం ఎంపిక

చార్మినార్, ఆగష్టు 18, ప్రభాతవార్త : పురానాపూల్ డివిజన్‌కు చెందిన కొండూరు శ్రీనివాస్ నాయీ బ్రాహ్మణ సేవా సంఘం హైరాబాద్ పార్లమెంట్ అధ్యక్షులుగా, ఉపాధ్యక్షులుగా అవ్వార్ సం తోష్ నాయీలను ఏకగ్రీవం గా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు శ్రీనివాస్ మా ట్లాడుతూ నాయీ బ్రాహ్మణ సేవా సంఘం అభ్యున్నతి కోసం పాటు పడతానని తెలిపారు. జాతీయ నాయీ బ్రాహ్మణ సేవా సంఘం చైర్మన్ అవ్వార్ జగదీష్ కుమార్ నాయీ, జాతీయ నా యీ బ్రాహ్మణ తెలంగాణ సంఘం అధ్యక్షులు తొలి చుక్క న ర్సింహ, గ్రేటర్ హైదరాబాద్ నాయీ బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు భాస్కర్ నాయీ, సంఘం ప్రతినిధులు పరమే శ్వరరావు నాయీ, విమలా వెంకటేశ్వర నాయీ పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE:R.R.DISTRICT : AT L.B.NAGAR.
I.A.No. 45 OF 2021
IN
O.S. NO.126 OF 2021
BETWEEN:
M.Rajendra Krishna ...Petitioner/Plaintiff
AND
Kadavanchi Gopal ...Respondent/Defendant
To
Kadavanchi Gopal, S/o.Yellaiah, Aged about 50 years, Occ: Business, R/o.3-7-62/435, Southend Park, Mansoorabad, R.R.District - 500068.
Respondent/Defendant
Please take notice that the above suit is filed against defendant for Injunction and both Suit and I.A. above stands posted to 23-08-2022 for your appearance or through your Advocate if any in the said Court at 10:30a.m. if you fail to attend the above Court on the said date the matter will be decided in your absence.
(BY ORDER OF THE COURT)
P.SRINATH
103, Sunanda Apartment, Opp:T.V.Tower, Malakpet, Hyderabad - 500036.
Cell No.9391018296.

విద్యుత్ సరఫరాకు అంతరాయం

నిజాంపేట్, ఆగష్టు 18, ప్రభాతవార్త : 11కేవీ ఫీడర్ మరమ్మత్తుల కారణంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేష న్ పరిధిలో శుక్రవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఏఈ పత్రికా ప్రకటనలో తెలిపారు. శ్రీనివాస్ హౌసింగ్ సొసైటీ, రోడ్ నెం1 నుంచి నెం7 వరకు, కేటీఆర్ కాలనీ ప్రాంతాలలో ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదు. 33/11 కేవీ ఫీడర్ పరిధిలోని బాలాజీ కాలనీ రోడ్ నెం4,5, వెంకట్రాయ కాలనీ, జున్నురామ్‌ఫేజ్1, వినాయక నగర్, న్యూ శ్రీనివాస్ కాలనీ, కేటీఆర్ కాలనీ ప్రాంతాలలో మధ్యాహ్నం 3గంటల నుంచి సాయంత్ర

క్రీడాకారులకు ప్రభుత్వం చేయూత : బేతి

క్రీడాకారులకు బహుమతులు అందజేస్తున్న ఎమ్మెల్యే బేతి తదితరులు

ఉప్పల్, ఆగస్టు 18 ప్రభాతవార్త : శారీరక దారుఢ్యాన్ని పెంపొందించుకునేందుకు క్రీడలు ఎంతో ఉపయోగపడుతాయని ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం భారత స్వతంత్ర వజ్రోత్సవాల్లో భాగంగా ఉప్పల్ మున్సిపల్ స్టేడియంలో నిర్వహించిన క్రీడా పోటీలను స్థానిక కార్పొరేటర్లు బన్నాల గీత ప్రవీణ్, మందముల రజితరెడ్డి, జోనల్ కమిషనర్ పంకజ, డిసి అరుణకుమారి, స్పోర్ట్స్ అడిషనల్ కమిషనర్ తిప్పర్తి యాదయ్య, ఇన్‌స్పెక్టర్ వెంకట్‌రెడ్డి తదితరులతో కలిసి ప్రారంభించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ భారత స్వతంత్ర వజ్రోత్సవాల్లో భాగంగా గత పదిరోజులుగా వివిధ కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుల త్యాగాలు మరోసారి గుర్తు చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా క్రీడా విజేతలకు ఎమ్మెల్యే, కార్పొరేటర్ల చేతులమీదుగా అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ డిఇ చందన, ప్రాజెక్ట్ అధికారి రమాదేవి, టిఆర్ఎస్ నేతలు బన్నాల ప్రవీణ్, గరిక సుధాకర్, శంకర్, వేణుగోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ హబ్‌గా హైదరాబాద్ నగరం : హోంమంత్రి మహమూద్ అలీ

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న హోంమంత్రి మహమూద్ అలీ తదితరులు

మలక్‌పేట, ఆగస్టు 18 ప్రభాతవార్త : హైదరాబాద్ నగరం మెడికల్ హబ్‌గా మారిదని రాష్ట్ర హోంమంత్రి మహమూద్ అలీ పేర్కొన్నారు. మూసారాంబాగ్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన క్లినిక్ హెల్త్ హబ్‌లో జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశ విదేశాలనుండి వైద్య చికిత్సలకోసం నగరానికి వస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు సూరజ్ బలిత, భవ్‌జోత్‌కౌర్, శుభం, మాలిని, మహ్మద్ యాకూబ్, మర్కెట్ కమిటీ ఛైర్మన్ అనితానాయక్, వైస్‌ఛైర్మన్ భూమేష్, మాజీ కార్పొరేటర్ తీగల సునరితారెడ్డి, నరేష్‌యాదవ్, అభిషేకం, మాణిక్‌రాజ్, వంజరి ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం : మైనంపల్లి

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్‌ను సందీప్‌కు అందజేస్తున్న ఎమ్మెల్యే మైనంపల్లి

నేరెడ్‌మెట్ ఆగస్టు 18 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ హయాంలో నిరుపేద, మధ్యతరగతి ప్రజలు అభివృద్ధి చెందుతారని మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్ రావు పేర్కొన్నారు. నియోజకవర్గ పరిధిలోని నేరెడ్‌మెట్ డివిజన్‌కు చెందిన సందీప్‌కు గరువారం ఆయన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని వారికోసం సీఎం రిలీఫ్ ఫండ్‌ను ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి సర్కిల్ టిఆర్ఎస్ ఉపాధ్యక్షులు కొత్తపల్లి ఉపేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. తాము ఇబ్బందుల్లో ఉన్న సమయంలో తమకు ఆర్థిక సహాయాన్ని అందించిన మైనంపల్లి హన్మంత్‌రావుకు కృతజ్ఞతలు తెలిపారు.

బిజెపిలో చేరిన కాంగ్రెస్ నాయకులు

శ్రీనివాస్‌గౌడ్‌కు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న సురేందర్‌రెడ్డి

సైదాబాద్, ఆగస్టు 18 ప్రభాతవార్త: మలక్‌పేటకు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు, నగర కాంగ్రెస్ మాజీ ప్రధాన కార్యదర్శి జి.శ్రీనివాస్‌గౌడ్ బుధవారం బిజెపి నాయకులు కొత్తకాపు రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో భాగ్యనగర్ జిల్లా బిజెపి అధ్యక్షుడు సంరెడ్డి సురేందర్‌రెడ్డి సమక్షంలో బిజెపిలో చేరారు. శ్రీనివాస్‌గౌడ్ గతంలో నగర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా, మలక్‌పేట కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జిగా కూడా పనిచేశారు. ఈ సందర్భంగా సురేందర్‌రెడ్డి మాట్లాడుతూ రాబోయే రోజుల్లో తెలంగాణాలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. తెలంగాణా ప్రజలంతా ముఖ్యమంత్రి కెసిఆర్ నిరంకుశ పాలన పట్ల విసిగిపోయి తీవ్ర అసంతృప్తితో ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బొక్క మధుసూధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కర్మన్‌ఘాట్‌లో ఘనంగా ఫ్రీడం కప్ పోటీలు

పోటీలలో పాల్గొన్న స్థానిక నాయకులు, యువకులు

సైదాబాద్, ఆగస్టు 18 ప్రభాతవార్త : స్వాతంత్ర్య వజ్రోత్సవాల్లో భాగంగా చంపాపేట డివిజన్ టిఆర్ఎస్ అధ్యక్షుడు ముదుపు రాజిరెడ్డి ఆధ్వర్యంలో కర్మన్‌ఘాట్ క్రాంతి క్లబ్ ఆవరణలో ఫ్రీడం కప్ పోటీలను ఘనంగా నిర్వహించారు. ఫ్రీడం కప్ పోటీలలో స్థానిక యువకులతో పాటు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ మహిళా విభాగం అధ్యక్షురాలు శాగ రోజారెడ్డి, డివిజన్ టిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఉమా మహేశ్వర్, మాజీ అధ్యక్షుడు చీర శ్రీనివాస్, గోకుల్ సరోజ, రమాదేవి, సామ సురేందర్ రెడ్డి, గౌడూరు గౌతం రెడ్డి, గోపాల్ ముదిరాజ్, భాను ప్రకాష్‌రెడ్డి, అనగొంది జంగయ్య, గోగు శేఖర్‌రెడ్డి, వసంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బానిసత్వానికి వ్యతిరేకంగా పోరాడిన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ చిరస్మరణీయుడు

పాపన్నగౌడ్ జయంతి కార్యక్రమంలో ప్రసంగిస్తున్న మేయర్ పారిజాత

సర్వాయి పాపన్న జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బేతి, కార్పొరేటర్లు

సర్వాయి పాపన్న చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఆకుల అరవింద్‌కుమార్

సర్వాయి పాపన్న విగ్రహావిష్కరణలో పాల్గొన్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

సరూర్‌నగర్, ఆగస్టు 18 ప్రభాతవార్త: బానిసత్వానికి వ్యతిరేకంగా మొఘల్ పాలకులను ఎదురించి ప్రజల్లో చైతన్యాన్ని రగిల్చిన తెలంగాణ బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిరస్మరణీయులని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి అన్నారు. కార్పొరేషన్ పరిధిలోని అల్మాస్‌గూడ, గుర్రంగూడల్లో గురువారం జరిగిన పాపన్నగౌడ్ 372వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన మేయర్ పాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గౌడ సంఘం జాతీయ అధ్యక్షుడు వట్టికోటి రామారావుగౌడ్, రాష్ట్ర కార్యదర్శి జిల్లా రమేష్‌గౌడ్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు నడిపల్లి వెంకటేశ్‌గౌడ్, యాదగిరిగౌడ్, నరేందర్‌గౌడ్, శ్రీనివాస్ గౌడ్, నాగేందర్‌గౌడ్, బోయపల్లి శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉప్పల్‌లో... ఉప్పల్, ప్రభాతవార్త : సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం చిలుకానగర్‌లో టిఆర్ఎస్ నేతలు నెర్రం భాస్కర్‌గౌడ్, గజ్జెల సత్యరాజ్‌గౌడ్, రంగ భాస్కర్‌గౌడ్, బి.నవీన్‌గౌడ్, ఆధ్వర్యంలో ఆదర్శనగర్‌లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 372వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డితోపాటు, కార్పొరేషన్ చైర్మన్ డి.బాలరాజుయాదవ్, డిప్యూటి మేయర్ కొత్త లక్ష్మి రవిగౌడ్, కార్పొరేటర్లు బన్నాల గీత ప్రవీణ్, బొంతు శ్రీదేవి, ప్రభుదాస్, బోడుప్పల్ కార్పొరేటర్లు సీసా వెంకటేష్‌గౌడ్, కొత్త శ్రీవిద్య, శ్రవంతి, సాయిజెన్ శేఖర్, మేకల హనుమంతరెడ్డి, తదితరులు పాల్గొన్నారు. **కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో...** కాంగ్రెస్ నేత రాగిడి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అదే విధంగా రామంతాపూర్ వెంకట్‌రెడ్డినగర్‌లో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

సరూర్‌నగర్‌లో... ఎల్.బి.నగర్, ప్రభాతవార్త : సర్దార్ సర్వాయి పాపన్న ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బంగారు మైసమ్మ దేవాలయం అధ్యక్షుడు ఆకుల అరవింద్‌కుమార్ పేర్కొన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాలసందర్భంగా సరూర్‌నగర్‌లో బహుజన సంఘాల నేతలు పాల్గొని సర్వాయి పాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు బాల్‌రాజ్‌గౌడ్, సత్తయ్యగౌడ్, శ్రీధర్‌గౌడ్, సిరిపురం రాజేష్‌గౌడ్, బబ్బురి ఆనంద్‌కుమార్ గౌడ్, కోటగిరి శ్రీనివాస్‌గౌడ్, నాగేంద్రప్రసాద్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వద్దిగళ్ల బాబు ఆధ్వర్యంలో.... తుర్కయంజాల్, ప్రభాతవార్త : తుర్కయంజాల్ మున్సిపాలిటీ బిఎస్‌పి అధ్యక్షులు వద్దిగళ్ళ బాబు అధ్యక్షతన సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు డా.ఎడవెల్లి శ్యామ్, జంతుక సైదులు, పట్నం రమేష్ కురుమ, భూతం రమణ, రాజు తదితరులు పాల్గొన్నారు.

కాప్రా సర్కిల్‌లో... కుషాయిగూడ, ప్రభాతవార్త : స్వాతంత్ర పోరాటంలో వీరోచితంగా పోరాడిన సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ వీరోచిత లక్షణాలను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని టిఆర్ఎస్ సీనియర్ నాయకులు బోదాసు లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న 372 వ జయంతిని పురస్కరించుకుని కాప్రా సర్కిల్‌లోని నెహ్రూనగర్ ఈసీఐఎల్ ప్రాంతాలలో ఏర్పాటు చేసిన జయంతి ఉత్సవాల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో చిన్న దుర్గయ్య, కృష్ణ గౌడ్, రాము, రమణ తదితరులు పాల్గొన్నారు.

మల్కాజిగిరి సర్కిల్‌లో... నేరెడ్‌మెట్ ప్రభాతవార్త: సర్ధార్ సర్వాయి పాపన్న 372వ జయంతి సందర్భంగా మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని సిదార్థ పాఠశాల పక్కన సర్ధార్ సర్వాయి పాపన్న జయంతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విగ్రహాన్ని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి యువత సర్ధార్ సర్వాయి పాపన్న ఆడుగుజాడల్లో నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌడ సంఘం అధ్యక్షులు చింత మల్లేష్ గౌడ్, మల్కాజిగిరి గౌడ సంఘం అధ్యక్షులు బత్తిని నర్సింహ్మగౌడ్, సభ్యులు జైహింద్‌గౌడ్, నర్సింహ్మగౌడ్, వెంకటనర్సయ్య గౌడ్, సదానంద్, శ్రీనివాస్, జగదీష్, శ్రావణ్ తదతరులు పాల్గొన్నారు.

పసుమాముల గ్రామంలో... హయత్‌నగర్, ప్రభాతవార్త : గోల్కొండ కోటపై మొదటిసారి తెలంగాణ జెండా ఎగురవేసిన ధీరుడు సర్ధార్ సర్వాయి పాపన్న జయంతినిపురస్కరించుకుని పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ పసుమాములలో గీతపారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్ష, కార్యదర్శులు కాటం రాంచందర్‌గౌడ్, మోడెపు సత్యనారాయణ పాల్గొన్నారు.

మదర్‌డెయిరీలో ఘనంగా బోనాలు



పూజలకు హాజరైన ఛైర్మన్, డైరెక్టర్లు, ఎండీ

హయత్‌నగర్, ఆగస్టు 18 ప్రభాతవార్త : భోనాల మహోత్సవాన్ని పురస్కరించుకుని హయత్‌నగర్‌లోని మదర్‌డెయిరీలో నల్లపోచమ్మ, కట్టమైసమ్మ అమ్మవార్ల భోనాలను గురువారం అత్యంత వైభవంగా నిర్వహించారు. సంస్థ క్వార్టర్స్‌లోని మహిళలు అమ్మవారికి భోనాలను సమర్పించగా... కార్యక్రమానికి హాజరైన సంస్థ ఛైర్మన్ గంగుల కృష్ణారెడ్డి, డైరెక్టర్లు శ్రీశైలం, శ్రీఖర్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, సోమిరెడ్డి, ఉప్పల్‌వెంకట్‌రెడ్డి, ఎండీ అశోక్‌కుమార్ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ ఏటా ఆశాడమాసంలో సంస్థ ఆవరణలోని అమ్మవార్లకు భోనాలను సమర్పించడం ఆనవాయితీగావస్తోందని, కార్మిక సంఘాలఆధ్వర్యంలో భోనాలను వైభవంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. అమ్మవారి చల్లని దీవెనలతో సంస్థ అభివృద్ధి పథాన కొనసాగాలని, కార్మికులు సంతోషంగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డీజీఎంలు కృష్ణ, లింగారెడ్డి, శివకుమార్, రవిత, యూనియన్ నాయకులు ఉమామహేశ్వర్‌రెడ్డి, శివశంకర్, అహ్మద్, శ్రీనివాసరాజు, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

తెలంగాణలో బిజెపి అనుకూల పవనాలు

సరూర్‌నగర్, ఆగస్టు 18 ప్రభాతవార్త: తెలంగాణలో బిజెపి అనుకూల పవనాలు వీస్తున్నాయనీ మహేశ్వరం నియోజకవర్గ ఇంఛార్జి, రాష్ట్ర పార్టీ కార్యవర్గ సభ్యుడు అందెల శ్రీరాములు యాదవ్ అన్నారు. బడంగ్‌పేట్ కార్పొరేషన్ బిజెవైఎం అధ్యక్షుడు రాళ్ళగూడెం రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో గురువారం బీరప్పకాలనీకి చెందిన పలువురు యువకులు బిజెపిలో చేరారు. ఈ సందర్భంగా అందెల వారికి కండువాలు వేసి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బిజెపిని అధికారంలోకి తీసుకురావడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేషన్ బిజెపి అధ్యక్షుడు చెరుకుపల్లి వెంకట్‌రెడ్డి, కార్పొరేటర్లు బంగారు అనితారాణి ప్రభాకర్, నాయకులు చిత్రం శ్రీనివాస్, అడికె రవితేజలతో పాటు పలువురు పాల్గొన్నారు.

నిరుపేదలకు ఉప్పల ఫౌండేషన్ చేయూత

ఎల్.బి.నగర్, ఆగస్టు 18 ప్రభాతవార్త: నిరుపేద కుటుంబానికి చెందిన ఇద్దరు యువతులకు ఉప్పల ఫౌండేషన్ అండగా నిలిచింది. పేద యువతుల వివాహానికి అవసరమైన పుస్తెమట్టెలు, గాజులు,దుస్తులను పర్యాటకశాఖ అభివృద్ధి ఛైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్తా నాగోల్‌లోని ఆయన నివాసంలో గురువారం అందజేశారు. నిజామాబాద్ జిల్లాకి చెందిన వాణి, నాగోల్ బండ్లగూడకు చెందిన అనూష వివాహం సందర్భంగా ఉప్పల కార్యాలయంలో వారి కుటుంబ సబ్యులకు పుస్తెమట్టెలు, చీర, గాజులను అందజేశారు.

భూములు కొల్పోయిన రైతులకు నష్టరిహారం ఇవ్వాలి : సిపిఎం

పెద్దఅంబర్‌పేట, ఆగస్టు 18 ప్రభాతవార్త : బండరావిరాల సర్వే నెంబర్ 268 మైనింగ్ జోన్‌లో భూములు కోల్పోయిన 209 మంది రైతులకు నష్టరిహారం చెల్లించాలని, అధికారులను ప్రజా ప్రతినిధులచుట్టూ చెప్పులు అరిగేలా తిరిగిన ఫలితం లేకపోవడంతో 16 రోజులు దీక్ష చేసిన సందర్భంగా ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి, అసెంబ్లీలో సిఎం కేసీఆర్ మూడు నెలల్లో ఇస్తామని వాగ్దానం చేసి సంవత్సరం గడుస్తున్న, నష్టపరిహారం ఇవ్వకపోగా, కొత్తగా కంకర మిషన్లు ఇవ్వడంకోసం ప్రజాభిప్రాయ సేకరణ పెడుతున్నారు. ఈ సందర్భంగా బండరావిరాల సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజా అభిప్రాయ సేకరణలో నెగ్గడంకోసం ఎమ్మెల్యేతో సహా పెద్దకుట్ర చేస్తున్నారన్నారు. రైతులకు వెంటనే నష్టపరిహారం ఇచ్చి ప్రజాభిప్రాయ సేకరణను పెట్టాలని సిపిఎం మండల కార్యదర్శి ఈ.నరసింహా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నర్సింగరావు, మైసయ్య, కృష్ణ, ఐలయ్య, మల్లేష్, నందు, మధు రైతులు పాల్గొన్నారు.

కాలనీలలో మంచినీటి పైపులైన్లు ఏర్పాటు : కౌన్సిలర్ మంగమ్మ శివకుమార్

తుర్కయంజాల్, ఆగస్టు 18 ప్రభాతవార్త : తుర్కయంజాల్ మున్సిపాలిటీ చౌరస్తా నుండి చత్రపతి శివాజీ విగ్రహం వరకు 21వ వార్డు పరిధిలో వివిధ కాలనీలకు చైర్‌పర్సన్ మల్‌రెడ్డి అనురాధ రామిరెడ్డి సహాయ సహకారాలతో ఏర్పాటుచేసిన మంచినీటి పైప్ లైన్ పనులకు కౌన్సిలర్ కొత్తకుర్మా మంగమ్మ శివకుమార్, కుంట ఉదయశ్రీ గోపాల్‌రెడ్డితో కలిసి శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలనీవాసులు మంచి నీటి పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని మిషన్ భగీరథ ద్వారా త్రాగునీరు అందించడానికి అధికారులతో మాట్లాడి పైపులైను పనులు చేపట్టామని తెలిపారు. కొత్తగా ఏర్పడిన కాలనీలో కూడా ఎలాంటి సమస్యలు లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎఇ నవీన్, నాయకులు దేశగౌని లక్ష్యయ్యగౌడ్, బొడ్డు సుక్కయ్యగౌడ్, గౌని వీరస్వామి గౌడ్, ఎల్ఐసి దాస్, భాస్కర్‌రావు, గుండ్ల అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల వాగ్దానాలను తుంగలో తొక్కిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు : బొడ్డుపల్లి

ఎల్.బి.నగర్, ఆగస్టు 18 ప్రభాతవార్త : ఉప్పల్ మండలం పరిధి నాగోల్ డివిజన్ సిపిఐ అనుబంధ ప్రజా సంఘాల కార్యాలయం ఎస్ఏ డాంగే భవన్‌లొ నాగోల్ శాఖ సమావేశం కె.యాదయ్య అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా సిపిఐ నాయకుడు బొడ్డుపల్లి కృష్ణ హాజరై మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రబుత్వాలు ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానలను తుంగలో తొక్కి ప్రజా వెతిరేక విధానాలు అవాలంబిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రబుత్వ విధానాలపై పార్టీ నిరంతరం పోరాటలు చేస్తుందన్నారు. దేశంలో నిర్యదొగం, అధికధరలు, మతతత్వం, సమస్యలు ఎదుర్కొంటోందని ఆవేదన వ్యక్తం చేశారు. సెప్టెంబర్‌లో జరిగే సిపిఐ 3వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలనీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మల్లేష్, ఎస్. రాములు, బి.ప్రభాకర్ పాల్గొన్నారు.

జాగృతి అభ్యుదయ సంఘము ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా హరితహారం

మొక్కలను నాటుతున్న జాగృతి అభ్యుదయ సంఘం సభ్యులు

వనస్థలిపురం, ఆగస్టు 18 ప్రభాతవార్త : జిహెచ్ఎంసి స్వచ్ఛంద సంస్థలతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించ తలపెట్టిన హరిత హారం కార్యక్రమాన్ని జాగృతి అభ్యుదయ సంఘము తొలి విడతగా బి.ఎన్.రెడ్డి డివిజన్ సచివాలయనగర్ కాలనీలో నాటేందుకు శ్రీకారం చుట్టారు. సచివాలయనగర్ కాలనీ సంక్షేమ సంఘం సహకారంతో మొదలు పెట్టిన ఈ బృహత్తర కార్యక్రమంలో గ్రేటర్ అధికారుల సూచనలకు అనుగుణంగా గుంతలు తీయించి, సహజ ఎరువులను వాడుతూ, మొక్కలకుండే ప్లాస్టిక్ బ్యాగులను తీసి ఎక్కడ పడితే అక్కడ పడేయకుండా వాటిని రీ సైక్లింగ్‌కు పంపించే చర్యలు కూడా తీసుకున్నారు. కార్యక్రమంలో జాగృతి ఛైర్మన్ భావన శ్రీనివాస్, కార్యదర్శి శ్రీరంగనాథ్, గోపాల్‌దాస్, రాము, సచివాలయనగర్ ఈమని చంద్రశేఖర్‌రెడ్డి, కూర్మారావు, ప్రసాద్, కృష్ణమూర్తి, మల్లిఖార్జున్, నర్సింహులు, ఆంజనేయులు, కుమార్, వినోద్‌చారి, స్వర్ణ మాధవి, సీనియర్ సిటిజన్స్ పాల్గొన్నారు.

రోడ్లపై వాహనాలను పార్క్ చేస్తే కఠిన చర్యలు : ట్రాఫిక్ సిఐ మహేష్

నో పార్కింగ్‌లో ఉంచిన వాహనాలకు ఛలానాలు విధిస్తున్న ట్రాఫిక్ పోలీసులు

తుర్కయంజాల్, ఆగస్టు 18 ప్రభాతవార్త : తుర్కయంజాల్‌లో రోడ్లపై వాహనాలు, ఆటోలు నిలపడంతో ట్రాఫిక్ జాం ఏర్పడుతోందని, ప్రయాణికులకు ఇబ్బంది కలుగుతోందని వార్త పత్రికలో గురువారం ప్రచురితమైన కథనానికి పోలీసు అధికారులు స్పందించారు. వనస్థలిపురం ట్రాఫిక్ సీఐ మహేష్, ఎస్ఐ రాంసూర్య ఆధ్వర్యంలో మాసాబ్‌చెరువు కట్టపైన, మస్కతి, రొక్కం సత్తిరెడ్డి గార్డెన్స్, యంజాల్ చౌరస్తాలో వాహనాలు రోడ్లపై నిలపకుండా చర్యలు చేపట్టారు. యంజాల్ చౌరస్తాలో హోటళ్ల ముందు, సాగర్ రహదారి, బస్టాండ్‌సమీపంలో ఆటోలు, ఇతర ప్రైవేటు వాహనాల డ్రైవర్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ మహేష్, ఎస్ఐ రాం సూర్య మాట్లాడుతూ నో పార్కింగ్ ఏరియాలో వాహనాలను నిలిపి, ఇబ్బందులకు గురిచేయవద్దని సూచించారు. రోడ్లపై వాహనాలను పార్క్‌చేస్తే చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే వినియోగదారులు సరైన ప్లేస్‌లో వాహనాలను నిలిపేలా హోటళ్ల యజమానులు అవగాహన కల్పించాలన్నారు. ఇతర ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. తుర్కయంజాల్‌లో ట్రాఫిక్‌ను నియంత్రించేందుకు తమ సిబ్బందిని నియమిస్తామన్నారు. ఇంజాపూర్, యంజాల్, మన్నెగూడ చౌరస్తాలో ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటుకు ప్రబుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు తెలియజేశారు.

మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బందికి స్వాతంత్ర్య వజ్రోత్సవ క్రీడా పోటీలు

మీర్‌పేట్‌లో క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న మేయర్ దుర్గ
బడంగ్‌పేట్‌లో క్రీడా పోటీలను నిర్వహిస్తున్న మేయర్ పారిజాత

సరూర్‌నగర్, ఆగస్టు 18 ప్రభాతవార్త: స్వాతంత్ర్య వజ్రోత్సవాల్లో భాగంగా గురువారం మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ చిట్టి నాగేశ్వర్‌రావు ఆధ్వర్యంలో ఆర్ఎన్‌రెడ్డినగర్‌లోని తీగల స్పోర్ట్స్ విలేజ్‌లో కార్పొరేషన్ సిబ్బందికి క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన మేయర్ ముదావత్ దుర్గ దీప్‌లాల్ చౌహాన్ క్రికెట్ ఆడి క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి, కమీషనర్ నాగేశ్వర్‌రావు, ఎస్ఇ కృష్ణారావు, డిఇఇ గోపినాథ్, కార్పొరేటర్లు సిద్దాల లార్డ్స్ బీరప్ప, ఎనుగుల అనిల్ యాదవ్, కీసర హరినాథ్‌రెడ్డి, ఎఇఇ శ్రీనివాసులు, ఆర్ఓ అంజన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బడంగ్‌పేట్ కార్పొరేషన్‌లో... వజ్రోత్సవాలను పురస్కరించుకొని గురువారం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని మున్సిపల్ క్రీడా మైదానంలో కార్పొరేషన్ ఉద్యోగులకు, సిబ్బందికి క్రీడలను నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి బౌలింగ్ చేసి పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో డిఇఇ జ్యోతి, కార్పొరేటర్లు సూర్ణగంటి అర్జున్,భీమిడి స్వప్న జంగారెడ్డి, సుక్క శివకుమార్, తోట శ్రీధర్ రెడ్డి, దడిగ శంకర్, లిక్కి మమతా కృష్ణారెడ్డి, బోయపల్లి దీపికా శేఖర్‌రెడ్డి, ముత్యాల లలితా కృష్ణ, ఆర్ఓ డి.చంద్రశేఖర్‌రెడ్డి, సానిటేషన్ ఇన్స్‌పెక్టర్ వంకాయ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

కొత్త ఆలోచనలతో సమాజానికి ఉపయోగపడే సాధనాలు కనిపెట్టాలి

విద్యార్థులకు సర్టిఫికేట్లను అందజేస్తున్న శ్రీకాంత్‌సిన్హా, శ్రీనివాసులు

మలక్‌పేట, ఆగస్టు 18 ప్రభాతవార్త : విద్యార్థులు కొత్త కొత్త ఆలోచనలో సమాజానికి ఉపయోగపడే సాధనాలను కనిపెట్టాలని టాస్క్ సిఇఓ శ్రీకాంత్ సిన